ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone Editorial—73042
Office: Three Lines—72126

ఉదయం *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

అంధ్రభూమి ప్రకటన రేట్లు

కాజువల్ (249 సె. మీ వరకు)	సెం.మీ.	రు. 6/-
కంట్రాక్టు (250 సె. మీ 12 నెలలు)	"	రు. 4/-
ప్రాస్పెక్టసు కంపెనీ మీటింగ్స్, వర్గిక్ నోటీసు, టెండర్ నోటీసులకు	"	రు. 8/-
టైర్మన్ స్పీచ్	"	రు. 7/-
కాజువల్ పానల్		రు. 40/-
కంట్రాక్టు (26పానల్స్ × 12నెలలు) పానల్		రు. 30/-

ఐ. ఇ. ఎస్. ఎస్–సర్‌ఛార్జి 20%

వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్.

అంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	7-50	8-10	8-70
మూడు నెలలకు	22-50	24-30	26-10
అర్ధ సంవత్సరానికి	45-00	48-60	52-20
సంవత్సరానికి	90-00	97-20	104-40

వివరాలకు:– సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" 38, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3, ఆం.ప్ర.

సంపుటి : 17 సంచిక 135 * సికింద్రాబాద్ 15-2-1977 మంగళవారం * 6 పేజీలు 25 పైసలు

గోడెమురహరి, పి.వి., వెంకటస్వామి ప్రభృతుల నామినేషన్లు దాఖలు

జనతాపార్టీపక్షాన ఏడుగురు, మార్క్సిస్టులు ముగ్గురి అభ్యర్థి పత్రాలుకూడా సమర్పణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14

రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ గోడెమురహరి, కేంద్ర ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుతో సహా మొత్తం 23 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, ఏడుగురు జనతా పార్టీ అభ్యర్థులు, ముగ్గురు మార్క్సిస్టు పార్టీ అభ్యర్థులు, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి ఒకరు, పలువురు ఇండిపెండెంట్లు నేడు లోక్ సభ ఎన్నికలకోసం నామినేషన్లు దాఖలు చేశారు.

శ్రీ నరసింహారావు హనుమకొండలో, శ్రీ వెంకటస్వామి సిద్దిపేటలో నామినేషన్లు వేశారు. రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇదివరకే నామినేషన్ వేశారు. శ్రీ గౌతు లచ్చన్న శ్రీకాకుళం నుండి వేశారు.

హైదరాబాదు పార్లమెంటరీ నియోజకవర్గానికి నేడు మూడు నామినేషన్లు దాఖలైనాయి. ఇదివరకే దాఖలైన దానితో ఈ స్థానానికి మొత్తం నాలుగు నామినేషన్లు దాఖలైనాయి.

మొన్న తిరుపతి వెళ్ళాం.... వేరే టోపీ ఎందుకు దండుగా అని ఆ హెల్మెట్‌నే టోపీగా వాడుతున్నారు మావారు....

నికింద్రాబాదు నియోజక వర్గానికి ఇప్పటికి ఒకేఒక నామినేషన్ వచ్చింది.

హైదరాబాదు నియోజక వర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె.ఎస్. నారాయణ, ఇద్దరు ఇండిపెండెంటు అభ్యర్థులు శ్రీయుతులు జి. రుక్కయ్య, శ్రీ అహమద్‌హుసేన్ ఇవాళ హైదరాబాదు కలెక్టరుకు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. నికింద్రాబాదుకుకూడా శ్రీ అ హ మ ద్ హుసేన్ నామినేషన్ వేశారు.

శ్రీ జి. శ్రీనివాసరెడ్డి గత పదవ తేదీననే తన నామినేషన్‌ను దాఖలు చేశారు.

నేడు నామినేషన్ చేసిన అభ్యర్థుల పేర్లు ఇవి:–

నిజామాబాద్: శ్రీ ఎం. రామగోపాల రెడ్డి (కాం)

ఆదిలాబాద్: శ్రీ జి.నరసింహారెడ్డి(కాం)

వరంగల్: శ్రీ ఎస్. బి. గిరి (కాం)

ఖమ్మం: శ్రీ జలగం కొండలరావు (కాం)

మిర్యాలగూడెం: శ్రీ బి. నరసింహారెడ్డి (మార్క్సి) శ్రీ మొగిలి పుల్లయ్య (ఇం)

సిద్దిపేట: శ్రీ జి. వెంకటస్వామి(కాం) శ్రీ జగన్నాథం (ఇం)

మెదక్. శ్రీ పి. వి. రాజేశ్వరరావు (ఇం). శ్రీ కె. హరిశ్చంద్రగౌడ్ (ఇం) భద్రాచలం శ్రీమతి రాధాబాయి ఆనందరావు (కాం) శ్రీయస్ సువర్ణకుమార్(ఇం)

మహబూబ్‌నగర్: శ్రీ జె. రామేశ్వరరావు (కాం) శ్రీ సి. నరసింహారెడ్డి (కాం-డమ్మీ).

శ్రీకాకుళం: జి. లచ్చన్న (జ), విశాఖపట్నం: శ్రీ తెన్నేటి విశ్వనాథం (జ), శ్రీ ఎం. వి. భద్రం (సి.పి.ఐ), కాకినాడ: శ్రీ ఎం. ఎస్. సంజీవరావు (కాం), సికింద్రాబాద్: సుబ్బారావు (ఇం) శ్రీ పి. అప్పారావు.

రాజమండ్రి: శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు (కాం), శ్రీ వి. వర్మరాజు (ఇం). అమలాపురం: కె. కృష్ణమూర్తి. ఏలూరు: శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ (కాం), శ్రీ షెరీఫ్ అహమద్ (ఇం), గుంటూరు: పి. శౌరయ్య.

తెనాలి: మేదూరి నాగేశ్వరరావు (కాం) శ్రీ గుంటూరు బాపనయ్య (మార్క్సి). శ్రీ ఎస్. గోపాలకృష్ణరావు (ఇం), శ్రీ కూచిబొట్ల రామలింగేశ్వరశర్మ (ఇం).

అనంతపురం: శ్రీ జి. పుల్లయ్య (కాం) శ్రీ డి. నారాయణస్వామి (జ) శ్రీ ఎం. రామచంద్రరావు (జ-డెమ్మీ)

హిందుపురం: శ్రీ కె. రామచంద్రారెడ్డి (జ)

నరసరావుపేట: శ్రీ యస్. మల్లారెడ్డి (ఇం). శ్రీ పి. శౌరయ్య

తిరుపతి: శ్రీ టి. బాలకృష్ణయ్య (కాం) శ్రీ అల్లం కృష్ణయ్య (ప్రజా-కాం)

చిత్తూరు: శ్రీ పి. రాజగోపాలనాయుడు (కాం) శ్రీ పి. రామచంద్రనాయుడు (కాం-డమ్మీ) శ్రీ ఎన్.పి. చంగల్రాయనాయుడు (జ)

రాజంపేట: శ్రీ పి. పార్థసారథి (కాం)

నెల్లూరు: శ్రీ డి. రామకృష్ణయ్య (కాం)

విజయవాడ: శ్రీ గోడెమురహరి (కాం) శ్రీ మాలెంపాటి సీతారామాంజనేయులు (కాంగ్రెస్-డమ్మీ) శ్రీ నందూరి ప్రసాదరావు(మార్క్సిస్టు) శ్రీ దాసరి నారాయణరావు (కమ్యూనిస్టు) శ్రీ మైనేని [illegible] స్వామి (కమ్యూనిస్టు-డ[illegible])

బొబ్బిలి: శ్రీ పి. వి. జి. [illegible] (కాం) శ్రీ బి. రామన్న (ఇండి) శ్రీ [illegible]ములు (ఇం).

హనుమకొండ: శ్రీ పి. వి. నరసింహారావు (కాం) డాక్టర్ పి. ఆర్. రెడ్డి (ఇం)

న్యాయమూర్తిగా అమరేశ్వరి ప్రమాణ స్వీకారం

హైదరాబాదు, ఫిబ్రవరి 14 (సమాచార్)

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా శ్రీమతి కె. అమరేశ్వరి నేడు ప్రమాణస్వీకారం చేశారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. జె. దీవాన్ నేడు హైకోర్టులో ఆమెచేత పదవీ ప్రమాణ స్వీకారంచేయించారు. ఆమెను న్యాయమూర్తిగా నియమిస్తున్నట్టు ఉత్తర్వును కోర్టు రిజిస్ట్రార్ శ్రీ పి. రామానుజాచారి చదివారు.

పదవీ స్వీకార అనంతరం శ్రీమతి అమరేశ్వరి శ్రీ అల్లాడి కుప్పుస్వామి అధ్యక్షతన ఉన్న బెంచిలో కూర్చుని కేసుల విచారణలో పాల్గొన్నారు. శ్రీమతి అమరేశ్వరి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోతొలిమహిళాజడ్జి.

ప్రజాతంత్రకాంగ్రెస్, జనతా పార్టీలకువిజయలక్ష్మి మద్దతు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

వచ్చే లోక్ సభ ఎన్నికలలో ప్రజాతంత్రకాంగ్రెస్, జనతాపార్టీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం చేయడానికి నిర్ణయించినట్టు శ్రీమతి విజయలక్ష్మీపండిట్ నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ జగజీవన్‌రామ్ నివాసభవనంలో

ఏర్పాటు చేసిన వత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పై విధంగా చెప్పారు.

ప్రజాతంత్ర కాంగ్రెస్‌లోగాని, జనతా పార్టీలోగాని చేరే ఉద్దేశం తనకు లేదని ఆమె స్పష్టీకరించారు. ఈ రెండు పార్టీల అభ్యర్థులకు సిద్ధాంతరీత్యా మద్దతు నందజేయగలనని ఆమె అన్నారు.

శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ హెచ్. ఎన్. బహుగుణ కూడా వత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

పట్టాలు తప్పిన ప్రజాస్వామ్య బండిని తిరిగి పట్టాలపైకి ఎక్కించడానికి సాగుతున్న కృషిలో పాల్గొనడానికే తిరిగి ఏడు సంవత్సరాల అనంతరం రాజకీయ రంగంలో ప్రవేశించవలసి వచ్చినదని ఆమె చెప్పారు. ఏ వ్యవస్థకోసం ఇన్నేళ్లు ఇండియా క్రమించిందో అటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థ, మానవ విలువలు హరించిపోకుండా నివారించడం ఇప్పుడు అత్యంతావశ్యకమని ఆమె ఉద్ఘాటించారు.

స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నందుకుగాను తగినన్ని గౌరవసత్కారాలను పొందానని శ్రీమతి పండిట్ తెలియజేశారు.

ప్రజాస్వామ్యం.సుస్థిరతఅనేవి విడివిడివి కావని, రెండూఒకటేనని. ఈవిషయంలో ప్రధాని ఇందిరాగాంధీ విదేశాలకు వెళ్ళేముందు తాను తీవ్ర ఆందోళనను వెలిబుచ్చానని శ్రీమతి పండిట్ పేర్కొన్నారు.

శ్రీ సంజయ్‌గాంధీ ప్రజాహిత కార్యకలాపాలపై వ్యాఖ్యానించవలసినదిగా అడిగిన ప్రశ్నకు సమాధానంచెబుతూ, అతని కార్యకలాపాలపై వ్యాఖ్యానించవలసిన ఎలాంటి అవసరంలేదని ఆమె అన్నారు. అతను చేస్తున్నవి. ప్రజాహితకార్యక్రమాలు గనుక అవి తమకు మంచివా, కావా అన్నది ప్రజలే నిర్ణయించాలని శ్రీమతి పండిట్ చెప్పారు.

తాను అమెరికా హితాభిలాషినని సోవియట్ యూనియన్ ఏది చేసినా వ్యతిరేకిస్తానన్న ముద్రలు రెండు తనపై పడ్డాయని, ఇవి దురభిప్రాయాలు మాత్రమేనని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆమె చెప్పారు.

మహాత్మాగాంధీ, జవాహర్‌లాల్ నెహ్రూ శ్రేయోరాజ్య స్థాపనకు చేసినకృషి, సాధించిన ఫలితాలు ప్రభుత్వంలోని చీలికవల్ల, అత్యవసర పరిస్థితివల్ల దెబ్బ తిన్నాయని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ చెప్పారు.

అందువలననే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి దీక్ష స్వీకారంచేసిన అభ్యర్థులకు మద్దతు నివ్వనున్నట్టు ఆమె చెప్పారు.

ప్రజాస్వామ్య వినాశకర్యలు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తాను మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ అనుసరించిన ప్రజాస్వామ్య విలువల నిలబెట్టడానికే కృషిచేస్తున్నట్టు ప్రకటించడాన్ని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విమర్శిస్తూ ఆమెకు గిట్టనివి అవసరమే. నియంతృత్వ పాలనకు ఆమె నాటినబీజాలువృద్ధిచెందినట

(మిగతా 4వ పేజీ 4వ కాలంలో)

ఎన్నికల ప్రణాళికల్లో మద్యనిషేధాన్ని చేర్చలేదని విమర్శ

వార్ధా, ఫిబ్రవరి 14 (సమాచార్)

కాంగ్రెస్‌పార్టీజనతాపార్టీ కూడా తమ ఎన్నికలప్రణాళికలో మద్యనిషేధాన్నిచేర్చలేదనిగాంధీ స్మారకనిధి అధ్యక్షుడు శ్రీ శ్రీమన్నారాయణ విచారం వెల్లడించారు.

ఈ పొరపాటును వారు దిద్దుకోగలరని ఆశిస్తున్నట్లు ఆయన నేడిక్కడ ఒక వత్రికా ప్రకటనలో తెలియ జేసారు.

మొరార్జీ, చవాన్, కరణ్‌సింగ్ నామినేషన్లు దాఖలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (సమాచార్)

జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ మొరార్జీ దేశాయ్ కేంద్రమంత్రులు డాక్టర్ కరణ్‌సింగ్, శ్రీ వై.బి. చవాన్ శ్రీ చైతన్య ప్రసాద్ మాడు సీ.పి.ఐ తమిళనాడు శాఖ కార్యదర్శి శ్రీ ఎం. కళ్యాణసుందరం ప్రభృతులు నేటి ఉదయం నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఉన్నారు.

సూరత్ నియోజకవర్గం నుండి లోక్ సభకు పోటీచేయడానికై శ్రీమొరార్జీదేశాయ్ నేటి ఉదయం నామినేషన్‌ను దాఖలు చేశారు. ఆయన ప్రధాన కాంగ్రెస్‌ప్రత్యర్థి శ్రీ జస్వంత్ చౌహాన్‌కూడా అతర్వాత నామినేషన్‌ను దాఖలుచేశారు.

శ్రీ దేశాయ్ నేటి ఉదయం బొంబాయి నుండి బరోడావెళ్ళి అక్కడినుండి మోటారు వాహనంలో సూరత్ వెళ్ళారు. సూరత్ నియోజకవర్గంలో మొట్టమొదటి నామినేషన్‌ను శ్రీ మొరార్జీ దాఖలు చేశారు. అతర్వాత డ్రెయిన్‌లో ఆయన అహమదాబాద్ వెళ్ళారు.

సూరత్‌నుండి శ్రీ దేశాయ్ లోక్‌సభకు పోటీచేయడం వరసగాఇది ఐదవపర్యాయం. శ్రీ మొరార్జీని ఓడించడానికి శ్రీ చౌహాన్ మూడుసార్లు ప్రయత్నించాడు. కానికాంగ్రెస్ టిక్కెట్టుపై పోటీ చేయడం ఇదే ప్రథమం

వై. బి. చవాన్

సతారా: విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ తన స్వంత నియోజకవర్గమైన సతారనుండి నేడు నామినేషన్ దాఖలు చేశారు. శ్రీ చవాన్ నామినేషన్ దాఖలు చేసే సమయంలో సతారా జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులందరూ ఆయన వెంట ఉన్నారు.

రద్దయిన లోక్‌సభ సభ్యురాలు శ్రీమతి ప్రేమీలాబాయి చవాన్ (శ్రీ అనంతరావు

(మిగతా 4వ పేజీ 5వ కాలంలో)

ప్రజాసంక్షేమానికి సమైక్యంగా కృషి చేయడమే ఫక్రుద్దీన్‌కు నిజైన నివాళి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (సమాచార్)

ప్రజా సంక్షేమానికి,సౌభాగ్యానికి సమైక్యంగా కృషి చేయడమే స్వర్గీయ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమద్‌కు సరిజైన శ్రద్ధాంజలి కాగలదని తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి జట్టి నేడు పేర్కొన్నారు.

ఎర్రకోటలోని చారిత్రాత్మకమైన దీవాన్ ఆమ్‌లో జరిగిన అభిలషణీయ సంతాప సభలో ప్రసంగిస్తూ స్వర్గీయ ఫక్రుద్దీన్ స్వాతంత్ర్య పోరాటంలోను, స్వాతంత్ర్యానంతరం జాతీయ పునర్నిర్మాణంలోను చేసిన సేవలను శ్రీ బి. డి. జట్టి ప్రస్తావించారు.

అహమద్ గొప్ప దేశభక్తుడని, నిజమైన ముస్లిమని,దయాళువని ఆయన మరణంతో దేశం తన పుత్రరత్నాలలో ఒకరిని కోల్పోయిందని శ్రీ జట్టి వర్ణించారు.

ఫక్రుద్దీన్ అలీ అహమద్‌కు శ్రద్ధాంజలి సమర్పించడానికి అన్ని పార్టీల వారు ఇక్కడ సమావేశం కావడం జాతీయవత్తుగా ఆయన పట్ల ఎంతగా గౌరవ భావాన్ని కల్గి ఉన్నదో స్పష్టం చేస్తున్నదని శ్రీ జట్టి అన్నారు. అహమద్ ఉదాత్త గుణాలను, భావాలను ఈ సమయంలో సంస్మరించడం తగునని ఆయన అన్నారు.

ప్రధాని సలహా

జాతీయ సంక్షేమ, దేశ ఆర్థికాభివృద్ధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సంప్రదాయ బద్ధమైన జాతీయ అభిప్రాయ సాధనకు వివిధ రాజకీయపక్షాల నాయకులు కృషి చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కోరారు.

భిన్నాభిప్రాయాలు, వైరుధ్యాలు ఉన్నప్పటికీ అందరూ కలసికట్టుగా పని చేయగలుగడానికి వీలయిన ప్రాతిపదికను అన్వేషించాలని సిద్ధాంతపరమైన విభేదాలను మరచిపోయి కలసికట్టుగా ఏనిచేయగలుగాలని ఆమె ఆకాంక్షించారు.

అమెరికా అధ్యక్షుని కుమారుడు జేమ్స్ కార్టర్ ఈ సభలో ప్రసంగిస్తూ, తమ కుటుంబమంతా భారత ప్రజలలో సన్నిహిత భావాన్ని కలిగి ఉన్నారని తమ తండ్రి సజన అమెరికన్ ప్రజలపక్షాన సంతాపాన్ని తెలుపడానికి ఇక్కడికి తాము వచ్చామని, స్వర్గీయ ఫక్రుద్దీన్ అలీఅహమద్ తమ దీపకాలంలోపే అదర్శాల సాధనకై కృషిచేశాడో నని పరిపూర్తికి కృషి చేయాలని అన్నారు

బ్రిటన్ ఆర్థిక మంత్రి లార్డ్‌విల్స్‌జోన్స్ స్వర్గీయ అహమద్ ఉదాత్తమైన గుణాలు కలవాడని ప్రజాసేవ ద్వారా అందరి అభిమానాన్ని చూరగొని రాష్ట్రపతి పదవిని అలంకరించారని బ్రిటన్‌లోసాన్నిహిత్యాన్ని

పత్రికలద్వారా చర్చకై ప్రధాని ఎదురు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (సమాచార్)

వచ్చే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పార్టీలు, వ్యక్తుల అభిప్రాయాలను ప్రజలు తెలుసుకోవడానికి తగిన సాధనాలుగా పత్రికలు, రేడియో ఉపయోగ పడగలవని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

వివిధ సమస్యలపై ప్రధాని, శ్రీ మొరార్జీ దేశాయ్ మధ్య ఆకాశవాణి టెలివిజన్, ద్వారా మూడుసార్లు బహిరంగ చర్చ జరగాలని ప్రతిపాదిస్తూ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్.కె. అద్వాని ప్రాసిన లేఖకు సమాధానమిస్తూ ఆమె పైవిధంగా అన్నారు.

అధికారభాషాకమిషన్ అధ్యక్ష పదవికి వావిలాల రాజీనామా

హైదరాబాద్, ఫిబ్రవరి 14

అధికారభాషాకమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తనపదవికి రాజీనామాయిచ్చారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలో తాను ప్రతిపక్ష సభ్యులను బలపరచడం సహజంగనుక, రాజకీయమైన నైతిక కారణంవల్ల తాను తమపదవికి రాజీనామాయిచ్చానని శ్రీ గోపాలకృష్ణయ్య ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు పంపిన రాజీనామా లేఖలో వివరించారు.

శ్రీ వావిలాల ముఖ్యమంత్రికి పంపిన రాజీనామాలేఖలో ఇంకా ఇలా అన్నారు:–

"మన రాష్ట్రంలో అధికారభాషగా



తెలుగు అమలు జరుగుతున్న తీరుతెన్నులు పరిశీలించడానికి అధికారభాషా కమిషనును నియమించి, నేను పాలకపక్షానికి చెందక రాజీనామా చేస్తున్నాను.

"ఇంతవరకు అన్ని అవకాశాలు కలిగించి, అధికార భాషగా తెలుగు అమలు పరచాలని నాకు పిన కృషి చేయడానికి దోహదం కలిగించిన తమకు అధికారభాష శాఖచూస్తున్న శ్రీమండలిచెంకటకృష్ణారావుకు మీ సహచరులకు, కమిషన్ కార్యదర్శి పోయినా, నా తెలుగుభాషాభిమానాన్ని గుర్తించి, ఆ కమిషనుకు నన్ను అధ్యక్షునిగా నియమించి, నామీద అచంచలాభిమానాలు చూపి, తెలుగును అధికారభాషగా అమలు పరచడంలో సేవచేయడానికి నాకు అవకాశం కలిగించిన మీ సౌజన్యానికి సదా కృతజ్ఞుణ్ణి."

"నేటి లోక్‌సభ ఎన్నికలలో సహజంగా నేను ప్రతిపక్ష సభ్యులను బలపరుస్తాను. కనుక రాజకీయమైన నైతిక కారణంవల్ల ఈ అధికారభాషా కమిషన్ అధ్యక్షపదవికి రాజీనామా చేస్తున్నాను."

శ్రీ గోవిందరాజులరామకృష్ణారావుకు,కమిషన్‌లోనినాసహసభ్యులందరికీనాకృతజ్ఞతాపూర్వక వందనాలు. అధికారభాషగా తెలుగును అమలు పరచడంలో మీ ప్రభుత్వము విజయం సాధిస్తుందని విశ్వసిస్తున్నాను."

శ్రీ గోపాలకృష్ణయ్య వయస్సు 71 సంవత్సరాలు. 1942 లో కాంగ్రెస్ పార్టీని వదలి కమ్యూనిస్టుపార్టీలో చేరారు. 1948లో ఆ పార్టీని వదిలారు. 1952 నుండి 1972 వరకు 20 సంవత్సరాలపాటు రాష్ట్రవిధాన సభలో ఇండిపెండెంటు సభ్యులుగా వున్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి బొంబాయి నుండి జనతాపార్టీ టికెట్

బొంబాయి, ఫిబ్రవరి 14 (సమాచార్)

మహారాష్ట్రి నుండి లోక్‌సభ ఎన్నికలలో పోటీకి జనతాపార్టీ నేడు ఆరుగురు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది.

ఆ జాబితా ప్రకారం బొంబాయి నుండి శ్రీ రతన్‌సింగ్ రజోడా (దక్షిణ), డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి (ఈశాన్య), శ్రీ రాంజేత్ మలాని (వాయవ్య), శ్రీమతి మృణాల్‌గోరే (ఉత్తర)లు పార్టీ తరఫున పోటీ చేస్తారు. విదర్భ దక్షిణ మధ్య ప్రాంత నియోజకవర్గం నుండి శ్రీ బి. సి. కాంబ్లే (రిపబ్లికన్)ను, ఉత్తర మధ్య ప్రాంత నియోజకవర్గం నుండి శ్రీమతి లహన్‌బాలాగంగ్ నేకర్ (మార్క్సిస్టు) ను బలపరుస్తారు.

న్యూఢిల్లీ నుండి వాజపేయి పోటీ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14 (సమాచార్)

వచ్చే ఎన్నికలలో ఢిల్లీకేంద్ర ప్రాంతం నుండి పోటీ చేసే అరుగురు జనతాపార్టీ అభ్యర్థులు శ్రీ అటల్ బిహారీ వాజపేయి. శ్రీ సికందర్ భక్త ఉన్నారు.

ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలోని 7 స్థానాలలో 6 స్థానాలకు జనతా పార్టీ పోటీ చేస్తుంది. ఒక స్థానంలో మాత్రం శ్రీ జగజీవన్‌రామ్‌కు చెందిన ప్రజాతంత్ర కాంగ్రెస్ పోటీ చేస్తుంది.

ఫక్రుద్దీన్ సమాధికి ఆదంమాలిక్ పుష్పాంజలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (సమాచార్)

ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టర్ ఆదంమాలిక్ నేడు న్యూఢిల్లీలోని జామామసీదులో ఫక్రుద్దీన్ అలీ అహమద్ సమాధిపై పుష్పగుచ్ఛాలు పెట్టి ప్రార్థనలు జరిపారు.

"ఇండోనేషియా అధ్యక్షుడు శ్రీసుహర్తో హృదయపూర్వకమైన సానుభూతిని, ఇండోనేషియాప్రజల సానుభూతిని వెంటతెచ్చాను. అహమద్ మరణంలో భారత ప్రజలకు తీరని నష్టం కలిగింది. ఈ దుఃఖాన్ని ఇండోనేషియా ప్రజలు కూడా పాలుపంచుకుంటున్నారు." అని ఆయన అన్నారు.

డాక్టర్ మాలిక్ వెంట ఇండోనేషియా రాయబారి, భారత విదేశాంగశాఖాధికారులు వున్నారు. డాక్టర్ మాలిక్ సరాసరి కారులో జామామసీదుకు వెళ్ళారు.

చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుని సంతాపం

హాంగ్‌కాంగ్: చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ హువాకువో-ఫెంగ్ భారత రాష్ట్రపతి మరణానికి గాఢ సంతాపం తెలిపారని అధికార నవచైనా వార్తాసంస్థ నేడు తెలియజేసింది.

"శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ మరణ వార్తవిని చైనాప్రభుత్వపు, నాయకుడి గాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. అందుకోండి ఫక్రుద్దీన్ కుటుంబానికి మా సానుభూతి అందజేయండి. అని శ్రీహువా శ్రీమతి గాంధీకి నిన్న పంపిన లేఖలో తెలిపారు.

వేరుసెనగనూనె నిలువలు సూపర్‌బజార్లకు విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (సమాచార్)

రాష్ట్రంలో వేరుసెనగనూనె ధరపెరుగుదలను అరికట్టడానికై రాష్ట్ర ప్రభుత్వపక్షాన నిలువ చేసిన వేరుసెనగనూనెను తెంటనే విడుదల చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పౌర సరఫరాలశాఖ కమిషనర్ నేడొక ప్రకటనలో తెలియ జేశారు.

ఖమ్మం, సూర్యాపేట, హైదరాబాద్, కర్నూల్‌లలో పౌరసరఫరాలశాఖవద్దనున్న వేరుసెనగనూనెను అన్ని ప్రధానస్థలాల్లోని సూపర్‌బజార్లకు విడుదల చేయాలని ఉత్తర్వులు జారీ అయినాయి.

కరీంనగర్‌లో రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ నిలువ చేసిన వేరుసెనగ నూనె నిల్వలకు కూడా ప్రజోపయోగానికై విడుదల చేయాలని ఉత్తర్వులు చేశారు.

ఇదిలా ఉండగా మొదటి దఫాకు దిగుమతి చేసుకున్న సోయా చిక్కుడు నూనెను జంటనగరాలకు విడుదల చేశారు. ఈనూనె పరిశుద్ధిచేసి సూపర్‌బజార్ల శాఖలలో అమ్మకానికి పంపుతారు.

వేరుసెనగ నూనెలో చాలా కంటిపప్పు, పెసరపప్పు, సెనగ పప్పు కూడా బహిరంగ మార్కెట్‌లోగా ధరలకన్నా 10 నుండి 20 శాతం తక్కువగా సూపర్ బజార్ల ద్వారా ప్రజలకు లభ్యమయేట్టు చేయడానికి కూడా పౌర సరఫరాల శాఖ నిర్ణయించింది.

కె.ఎస్.నారాయణకు ప్రభాకరరెడ్డి మద్దతు

హైదరాబాద్ ఫిబ్రవరి 14

మాజీ మంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి నివాసంలో నేడు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశమై, హైదరాబాద్ నియోజక వర్గం నుండి లోక్‌సభకు పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థి శ్రీ కె. ఎస్. నారాయణ విజయానికి కృషి చేయాలని నిర్ణయించారు.

ఈ సమావేశానికి శ్రీ నారాయణ కూడా హాజరయ్యారు.

వాతావరణం

గాలిలో తేమ తగ్గుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 14

నగరంలో నేడు గరిష్ఠ ఉష్ణోగ్రత నిన్నటి స్థాయిలోనే 37 డిగ్రీల సెంటిగ్రేడ్ రికార్డయింది. కనిష్ఠ ఉష్ణోగ్రత 17 డిగ్రీల సెంటిగ్రేడ్‌లో కూడా మార్పు లేదు. గాలిలో తేమ నిన్న 25శాతంఉండగా నేడు 24కు తగ్గింది.

మంగళవారం రాత్రి ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉంది.

ఉత్తరప్రదేశ్‌లో జనతాపార్టీతోకూడా మార్క్సిస్టుల పోటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (సమాచార్)

వచ్చే లోక్‌సభ ఎన్నికలలో ఉత్తర ప్రదేశ్ నుండి పదిమంది అభ్యర్థులను నిలబెట్టి కాంగ్రెస్‌తో, జనతాపార్టీతోకూడా పోటీచేయగలమని మార్క్సిస్టుపార్టీ ఢిల్లీ ప్రాంతశాఖ నేడు ప్రకటించింది

జనతాపార్టీలోని భారతీయ లోక్‌దళ్ తమతో ఉత్తర ప్రదేశ్‌లోను, రాజస్థాన్‌లోను సహకరించలేదని. ఉత్తరప్రదేశ్‌లో కనీసం ఒక్క స్థానమయినా కేటాయించలేదనీ వారన్నారు.

బనారస్, మోనీ, సుల్తాన్‌పూర్, కైరానా, బిజ్నోర్ (షె.కు), కాన్పూర్, అమ్రోహా స్థానాలకు అభ్యర్థుల పేర్లను కూడా ప్రకటించారు. అక్బర్‌పూర్, సంభల్, మైన్‌పురీ సీట్లకు తర్వాత ప్రకటిస్తారట.

వచ్చేయేడురాష్ట్రాలప్రణాళికా వ్యయం 25శాతం హెచ్చు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (సమాచార్)

దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల 1977-78వ సంవత్సరపు వార్షిక ప్రణాళిక అంచనా వ్యయాన్ని 4771 కోట్ల రూపాయలుగా నిర్ణయించారు.

1976-77వ సంవత్సరపు అంచనా వ్యయం 3826 కోట్లకన్నా ఇది 945 కోట్లు అనగా 25 శాతం ఎక్కువ.

ఈ అంచనాలను ప్రణాళికా సంఘం గత కొద్ది వారాలలో ఆమోదించింది.

ఇందులో 22 రాష్ట్రాల వ్యయం 4604 కోట్లు కాగా, కేంద్ర పాలిత ప్రాంతాలు తొమ్మిదింటి వ్యయం 167 కోట్లు.

లక్షా 14వేల స్వాతంత్ర్య యోధులకు పెన్షన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (సమాచార్)

స్వాతంత్ర్యయోధుల పెన్షన్ పథకం క్రింద జనవరి ఆఖరునాటికి2,48,759 మంది స్వాతంత్ర్య యోధులు పెన్షన్ కోసం దరఖాస్తు చేయగా, 1,14,419 మందికి పెన్షన్ మంజూరు చేశారు.

పంచాంగం

మంగళవారం, ఫిబ్రవరి 15

స్వస్తిశ్రీ చాంద్రమాన నలనామ సంవత్సర మాఘ కృష్ణ ద్వాదశి మధ్యాహ్నం 12-50 నిల్ల వరకు. తదుపరి త్రయోదశి. పూర్వాషాఢ మధ్యాహ్నం గం. 12-19నిల్ల వరకు. తర్వాత ఉత్తరాషాఢ పర్యంతం రాత్రి గం. 8-01 నిల్ల నుండి గం. 9-48నిల్ల వరకు.

ఉదయము ఏకొత్త ప్రయత్నములకూ, శుభముకాదు. ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు. గృహనవతియందు మార్పులు శుభఫలితముల నీయజాలవు.

మధ్యాహ్న సాయం సమయములు. క్రీడారంగ సంబంధ విషయములకూ బహిరంగ సభలకూ మాత్రము శుభము.

వ్యాపారరంగం:- వెండి, బంగారములు యవాతవముగా నుండును. నూనెలు, నూనె గింజల ధర తగ్గును. ప్రత్తి, జనపనార ధర హెచ్చును.

ఆంధ్రభూమి

మంగళవారం, ఫిబ్రవరి 15

"పోలరైజేషన్"కు అవరోధాలు

అభ్యర్థుల జాబితా మన రాష్ట్రంలో కాంగ్రెస్‌కు సంబంధించినంతవరకూ— పూర్తయింది.— తక్కిన పార్టీల పట్టికలు అసమగ్రంగానే ఉన్నాయి:-కాంగ్రెస్ జాబితా నూతనత్వాన్నిగాని, ఆశ్చర్యాన్నిగాని, ప్రతిబింబించడం లేదు:- ముప్పాతిక భాగం అన్నీ పాత నామధేయాలే:- అదేక్షేమంకరమని కాంగ్రెస్ పెద్దలు భావించారు:— రాష్ట్రంలో 28స్థానాలకు తన అభ్యర్థుల పేర్లను జనతాపార్టీ ప్రకటించింది:- అవి కూడా పాతపేర్లే:—నూతనత్వం సుతరామూలేదు:- అధికభాగం కాంగ్రెస్ గోత్రీకులే:-ఆయా సమయాల్లో పార్టీని విడనాడి బయటకువచ్చినవారే:-పాలసీ విభేదాలవల్ల ఇవతలకువచ్చిన వాళ్లూ ఉన్నారు, వ్యక్తిగత కారణాలవల్లపార్టీనివీడినాడిన వాళ్లూ ఉన్నారు:- వాళ్ళు కాంగ్రెస్‌ను విడనాడిసందుకు యివాళ విమర్శించడం అనవసరం:— తక్కిన పార్టీలవారు కాంగ్రెస్‌లో చేరుతునే ఉన్నారు, వాళ్లను కాంగ్రెస్ పెద్దలు ఘనంగాప్రశంసిస్తూనే ఉన్నారు:- ప్రవేశనిష్క్రమణలు ఎన్నికల సమయంలో ఒక సంప్రదాయంగా స్థిరపడ్డాయి:— కాంగ్రెస్ అభ్యర్థులు ఏవర్గానికి చెందినవారో నిశితంగా పరిశీలిస్తే చిక్కులు వస్తాయి:-భారీభూస్వాములూ మాజీ జమీందార్లూ మొదలైన బలాఢ్యులే అధికంగా ఉన్నారు:- సామాన్యులు కొందరు లేకపోలేదుగాని, పార్టీలో అలాంటివారికున్న పలుకుబడి తక్కువ:— భూస్వామ్యవర్గాలప్రాతినిధ్యం జనతాపార్టీలోసైతం అధికంగానే ఉంది:- బహుశా నేడున్న ఆర్థిక సామాజిక వ్యవస్థలో, దానినుండిఆవిర్భవించిన రాజకీయాలలోయీ వర్గ ప్రాబల్యం అనివార్యం కావచ్చును:- యీ వర్గం వారుఎంతవరకూసోషలిజాన్ని తీసుకువస్తారనేది సందేహాస్పదం:- ఆ సోషలిజాన్ని ఆంతర్యంలో ఎంతవరకూ ఆమోదిస్తారనేదే అనుమానాస్పదం:- మన రాజకీయ, ఆర్థిక రంగాలలో అయోమయం ఏర్పడడానికి ఇలాంటి అంతర్వైరుధ్యాలే కారణం:- ఇండియావంటి పేదదేశానికి (పోనీ వర్ధమాన దేశానికి) సోషలిజమ్ వినా మార్గాంతరం లేదు:- సోషలిజమ్‌నిర్వచనం దాదాపుఅసాధ్యమనీ, అదొక స్పష్టతలేని సిద్ధాంతమనీ, కొందరు విమర్శకులంటారు:-కొంతవరకూనిజమే కావచ్చును:- కాని, అర్ధసత్యాలు అసత్యాలకంటే ప్రమాదకరమైనవి:— సోషలిజానికి బహుళ నిర్వచనాలుండవచ్చునుగాని, ఏదిసోషలిజమ్ కాదో సులభంగా చెప్పవచ్చును:- మనరాజ్యాంగం 42వ సవరణచట్టం ప్రకారం, మనదిసోషలిస్టురిపబ్లిక్:- అది ఒక ధ్యేయం:- దాన్ని అందుకోవడం మాటలు కాదు:- ప్రస్తుతం ఆధ్యేయం కనుచూపుమేరలోనైనా లేదు:- ఆదిక్కుగా పయనం చేస్తున్నామనేది సైతం సందిగ్ధంగా నే ఉంది:- యీ దృష్టిలో ఆయా పార్టీల అభ్యర్థుల పట్టికలు పరిశీలిస్తే, అన్నీ ఒకేవిధంగా గోచరిస్తాయి:- వార్ల మెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ సజావుగా కొనసాగాలంటేబలీయమైన ప్రతిపక్షం సైతం అవసరమని నిష్పాలందరూ అంగీకరిస్తారు:- అలాంటిది ఏర్పడినానాడే ప్రజాస్వామ్యానికి సమగ్రతచేకూరుతుంది:- అలాంటిప్రతిపక్షాన్ని ఏర్పర్చే ప్రయత్నాలు యింతవరకూ ఫలించలేదు:- మున్ముందు ఫలిస్తే మంచిదే.

పాలకవర్గానికి ప్రత్యామ్నాయం అవసరం:- నేటివరకూ అది లేదు:- మున్ముందు ఏర్పడుతుందని ఆశించినా, ఏదో ఒక ప్రతిపక్షం ఏర్పడగానే సరికాదు:- దానికి నిర్దిష్టమైన ఆర్థిక రాజకీయసిద్ధాంతాలుండాలి, అవి ఆచరణ సాధ్యాలవాలి:- స్వాతంత్ర్యంవచ్చి 30 సంవత్సరాలు గడిచినా, దేశంలో రాజకీయ శక్తుల "పోలరైజేషన్" యింత వరకూ జరగలేదు:- అదే విచారకరమైన విషయం:— ఎన్నికల సమయంలోనూ, తక్కిన వేళల్లోనూ, రాజకీయ పార్టీలు అభ్యుదయ నినాదాలను ఏకరువు పెట్టడంలో నేపోటీ పడుతున్నాయి గాని, మూల సమస్యను నీరియస్‌గా తీసుకోవడంలేదు:— ప్రజలకు అద్దంలో చందమామ చూపించాలనే అన్ని పార్టీలూ తాపత్రయ పడుతూంటాయి:— కాంగ్రెస్ పార్టీవారు 20 సూత్రాల పథకాన్ని ప్రజల ముందుంచితే, జనతాపార్టీ వారు పోటీపడి, బ్రహ్మాండమైన పాలసీ ప్రకటన చేశారు:- ప్రాథమిక హక్కులను సన్నింటినీ పునరుద్ధరిస్తూ, ఆస్తి కలిగియుండే హక్కును మాత్రం పూర్తిగా తొలగించి వేస్తారట:- ఇంత సాహసికమైన వాగ్దానం యింతవరకూ కాంగ్రెస్ పార్టీ కూడా చెయ్యలేకపోయింది:- జనతా పార్టీ అధికారంలోకి వస్తుందా అంటే అదివేరే విషయం:- కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పర్చేటంత మెజారిటీ ఆ పార్టీకి రావడం కలలో మాట:— అంచేత ఎలాంటి బ్రహ్మాండవాగ్దానాలు చేసినా సరిపోతూందని పార్టీ పెద్దలు భావించడం తప్పు తవ్వం కాదు:- 30 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులే, సోషలిజాన్ని రాజ్యాంగంలోపొందుపర్చినవారే, ఆఖరికి పట్టణఆస్తుల్ని (అనగా భూమిని, నివేశన స్థలాల్ని) పరిమితం చెయ్యడానికి సైతం వెనుకాడుతున్నారు:— వర్గస్వభావం అలాంటిది:— ఇదే మంత విప్లవాత్మకచర్య కాదు:- నేటి ఆర్థిక, సామాజిక, పరిస్థితుల రీత్యా, మితవాదులు సైతం అంగీకరించవలసిన సంస్కరణ అది:- ఆ మాత్రానికే కాంగ్రెస్ వెనుకాడుతున్నది:- చేపు జనతాపార్టీ అధికారంలోకి రావడం ఎంత అసాధ్యమో, ఎన్నటికైనా వస్తే ఆస్తి హక్కు రద్దుచెయ్యడం అంతకంటె అసాధ్యం:- అలాంటి ఆర్థిక విప్లవాన్ని మన దేశంలో ఊహించలేము:- ప్రస్తుత దశలో అలాంటివి ఊహాతీతమైన విషయాలు:- రాజకీయ పార్టీలు యిలాంటి శుష్కనాగ్దానాలను ఎందుకు చేస్తాయో అర్థంకాదు:- తమకే నమ్మకం లేని నినాదాలను వల్లించి, అమాయక ప్రజల్ని భ్రమగొల్పడం దేనికి? అభ్యుదయ నినాదాల్ని "వేలంపాట" స్థాయికిదిగజార్చితే, ప్రజలకు రాజకీయాలంటేనేఅవిశ్వాసం ఏర్పడుతుంది:- మనసారా తాము విశ్వసిస్తున్న పాలసీలనే ప్రజలముందుంచితే సలక్షణంగా ఉంటుంది:— అప్పుడే మన రాజకీయాల పట్ల నమ్మకంఏర్పడుతుంది:- సాధ్యానాధ్యాలతో నిమిత్తం లేకండా నినాదాలను ఏకరువు పెడితే వ్యవహారం మరింత గజబిజిగా తయారవుతుంది:- విభిన్నాదర్శాల వారందరూ కలిసి జనతాపార్టీగా ఏర్పడ్డారు మంచిదేగాని, ఆశయ శుద్ధికోసం ముందుగా ప్రయత్నించాలి:- సమస్త వర్గాలనూ సంతృప్తి పర్చడానికి కాంగ్రెస్ పార్టీ కొన్ని సంవిధానాలు చేబట్టింది:- అదే అసందర్భ పద్ధతిని ప్రతిపక్షాలు అనుకరించడం వాంఛనీయం కాదు:- రాజకీయశక్తుల పోలరైజేషన్ జరక్కుండా అడ్డుపడుతూ అన్ని పార్టీలూ కాలక్షేపం చేస్తున్నంతకాలం మన రాజకీయాలు గజబిజిగానే ఉంటాయి.

విశాఖపట్నం నుండి వెలువడిన సువార్త:-లోక్‌సభ ఎన్నికల్లో పాటి చేయదల్చుకొన్న అభ్యర్థులు జ్యోతిష్కులను సంప్రదించి ముహూర్తాలు చూసుకుంటున్నారట:- కాబట్టి అష్టమి,నవమి రెండురోజుల్లోనూ ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదట:- నిన్న మినాడు మాత్రం త్రికాలం. విశాఖలో ఒకేరోజు నామినేషను దాఖలయింది:- సోమవారం "మంచిరోజు" కాబట్టి ఒక్కసారే డజన్లు నామినేషన్ పత్రాలు వచ్చునట్లున్నాయని ఎన్నికల అధికారి ఒకరు చెప్పారట:- దీన్నే "పైపిచ్చంలో పిరత్వం" అంటారు:- మంచిరోజులనిరిలింపచేసి 'మంచిరోజు' నిర్ణయించుకోవడంలోనూ, జ్యోతిష్కులను సంప్రదించడంలోనూ, పార్టీ విభేదాలు లేవు:- రాజకీయాలలో ఏకొలాన పొట్టకూటికని ఇన్నిరకాల అభ్యర్థులు పరిమోహం, పెరమోహంగా ఉండేవాళ్లు. మంచిరోజు విషయంలో మాత్రం ఒకే నమ్మకాన్ని అక్షరాలా పాటిస్తారు:- అభ్యర్థి పార్టీ విభేదాలు లేవు. అభ్యుదయాలు ప్రమేయం అంతకంటేలేదు:- పీర సోషలిస్టులుకూడా పిరిగడప దాటేటప్పుడు ఏవైనా తుమ్మితే, తికేసా ఆగిపోతారు:- "ఏమిటండీ, మీరు కూడా యిలాంటి మూఢనమ్మకాలకు లొంగిపోతున్నారు" అంటే చెప్పే సమాధానాలు చాలా విచిత్రంగా ఉంటాయి:- "నాకు యిలాంటివంటే చాలా అసహ్యం:- మూఢనమ్మకాలవల్లనే మనజాతి నిర్వీర్యమైపోయింది:- అసలేకదుత్యంతో దారపడుతున్నారు; కాని, దేంచెయ్యమంటారు చెప్పండి! ఇంటావిడకు యిలాంటి వంటే మహానమ్మకం:- అవిడ మనస్సు కష్టపెట్టలేం యిష్టంలేదు:- అంచేత నాకు నమ్మకం లేకపోయినా, ఇంటియిల్లాలి సంతృప్తికోసం రాజీపడక తప్పదులేదు". అంటారు:- తానేమో గొప్ప హేతువాది:- మైగా సోషలిస్టు:- కులాలూ, మతాలూ అన్నీ అంతరించి, వర్గరహిత సమాజం ఏర్పడాలని ఆనందంగా ఉపన్యసిస్తారు:- ఇంట్లో మాత్రం అన్ని "మూఢ" నమ్మకాలూ పాటిస్తారు:- అందుకు దాఖలా ఎనికి కాదంటారు: తన శ్రీమతి దంటారు:- భార్యమన్నను నొప్పించకుండా "మూఢ"నమ్మకాలన్నీ పాటించే అభ్యుదయవాదితో వాదించడం వృథాశ్రమ:- శ్రీమతి సలహాలన్నీ పాటిస్తున్నాడా అంటే అదీలేదు:- సిగరెట్లూ, అడపా తడపా మద్యపానీయాలూ (మధ్యే మధ్యే పానీయం అన్నట్టు) మానుకోవాలని శ్రీపతి చెప్పే హితవు అహితవుగా ఉందని తోసేస్తారు:- సుఖాలను వదులుకోవడం కుదురదు:- "మూఢ" నమ్మకాలను వదులుకోవాలన్నా భయం:- వైకి అభ్యుదయవాదిగా చెలామణీ అవాలని తాపత్రయం:- దీన్ని ద్వంద్వవ్యక్తిత్వం అనరాదు:- కమ్యూనిస్టుపార్టీ జనరల్ సెక్రటరీ శ్రీరాజేశ్వరరావుగారు మొన్న సెలవిచ్చినట్లు. "పీపతచే పైదుర్వాల పట్ట" అలా సరిపెట్టుకోవాలి.

* * *

"నాకు పీటన్నింటిలోనూ నమ్మకం ఉంది." అని ఏల చెప్పరాదు? చెపితే చావస్తుంది. అభ్యుదయ వ్యతిరేకి అంటారని భయం:- అంటే ఏం:- వాళ్లకూడా అలాంటి ద్వంద్వ ప్రవర్తనవాళ్లే కదా:- అదే యీ వ్యవహారంలోని మజా:- నమ్మకాలూ, మంచిరోజులూ, పీటపట్ల వ్యామోహం ఉంటో లేదో తనకే తెలియదు:- పూర్తిగా త్యజిస్తే, ఏమో, ఏంజరుగుతుందోనని భయం:- పోనీ దాపాటంగా అవరిస్తే అదునికుడు కాదంటారని భయం:- రెండు భయాల మధ్య పడి, రెండింటికీ తలవంచేవాళ్ళు ఎందరో ఉన్నారు:- పైకి కబుద్ధు చెప్పడమేగాని, అనాదిగా వచ్చే కొన్ని నమ్మకాలను అతిగమించడగ్గిడం కష్టం:- అలా అతిగమించినవాళ్లు లేరని కాదు. సకృతుగా ఉన్నాడు:- రాని, నమ్మకం లేదంటూ నటించే వాళ్ళ సంఖ్య స్వల్పం. నమ్మకాలూ సంప్రదాయాలూ దాపారంగా పాటించేవాళ్ళకు యీ మానసిక భీరత ఉండదు. "మా నమ్మకం మాది" అనే స్థైర్యం హాయిగా:- వెనుకటివారి నమ్మకం వాళ్ళలోనే చిమ్ము. మాదంటే నమ్మకం తెలుగులో ఒక సామెతకు ఉన్నారు. అతగాడు పరమ నాస్తికుడు. దేవుడి పేరు చెబితే మండిపడతాడు. పూర్వకవులు "ఇష్టదేవతా స్తవ"లో తమ గ్రంథాలు ప్రారంభించినట్లు యితగాడు దేవుడికి. దేవుడున్నాడని వాళ్ళనూ తరుతూ తన రచనను మొదలెడతాడు. మంచిదే, అతడు నాస్తికుడైనంగే ఏవరికీ అక్షేపణలేదు. అతగాడు దేవుడు కరుణతో తంతానని గేలాలు వ్రాసిన మహాకవి ఇద్దు కట్టుకొని గృహ ప్రవేశానికి పురోహితుల్ని పిలిపించి సాంప్రదాయమైన తంతు యావత్తూ జరిపించి పంపన్నదేశంగా "పీటలేదర బాధ్యుడు అతగాడి నాస్తికత్వం డాంభికం. అనుభవపూర్వం. రహస్యంగా తిరుపతి కొండకు వెళ్లే అతడి చిత్తశుద్ధినట్లు పీఠాసనం నశిస్తుంది. చలనచిత్ర రంగంలో ఒక ప్రఖ్యాత వ్యక్తి పరమ నాస్తికుడు. ఇదే ఒకానొక "దాదాగారు"మంత్రాలలో జబ్బులు నయం చేస్తారంటే, తన శ్రీమతిని ఆక్కడికి పంపించి పూజలు చేయిస్తాడనుకొందామ అతడు ఎవర్ని దగా చేస్తున్నట్లు? లోకాన్నా, తననా? పరవంచనకంటె ఆత్మవంచన ఎప్పుడు హానికరం.

* * *

జ్యోతిషం శాస్త్రం ఏనాకాకపోయినా దాని నిమ్మోహనానికి లొంగని వస్తువులు అరుదు:- "ఇలాంటి వాటిలో దొత్తగా నమ్మకంలేదండీ." అంటానే చాటుగా జ్యోతిష్కులను సంప్రదిస్తూంటారు. ముహూర్తాలు పెట్టించుకుంటూంటారు:- అల్రౌండ్ రాజకీయ నాయకులు చాలమందికి ఆస్థాన జ్యోతిష్కులున్నారని దబ్బాడాటండి అందరికీ తెలిసిన పనియేగా:- కొందరు పిల్లి మొదలు తమ ఆస్థాన జ్యోతిష్కుని సంప్రదించనిదే గడ్డం కదపరు:- రాజకీయ నాయకుల నాక్షత్రయుగంలో నిలిగినవారు లక్షాధికారులైన జ్యోతిష్య శిఖామణులే అన్నా:- నలుగురిచేత్రరంగంలో కూడా పీఠ్ళ ప్రభావం అధికంగా కనిపిస్తుంది:- సినిమా నక్షత్రరంగంలో న్యూమరాలజీ మండి నాడి గ్రంథాల వరకూ అన్నంటికీ గొప్పగిరాకీ ఉంది:- ఆ పరిస్థితి నంగంగించినవారి లెక్కపత్రాలను అంతులేదు:- ఎవరి నమ్మకం వారిది:- వాటి లాభనష్టాలు వాళ్ళే అనుభవిస్తారు:- ఆ ధోరణి వైజ్ఞానిక యుగంలో యిలాంటి నమ్మకాలు గాపున్నవా లేవా అనేది ఒక సమస్యగా నేనే వ్యవహరించాడు:- దేవుడున్నాడా లేడా అనేది అనాది చర్చ:- భూమిపుట్ట మానవుడున్నంతవరకూ ఆ చర్చ కొనసాగుతూనే ఉంటుంది:- ఆస్తికులలో చిచ్చులేదు:- నాస్తికులలో అంతకంటే చిచ్చులేదు:- ఒకరి నమ్మకాన్ని మరొకరిపుడ బలవంతంగా దుద్దాలనే నిరికి రగడతప్పదు:- ద్వంద్వ వైఖరి అవలంబించే కుహనాఅభ్యుదయవాదులే చిచ్చుపెడ్తుంది.— "మూఢ నమ్మకాలు" అనే సినిమా తీసే నిర్మాత, చిత్ర ప్రారంభానికి ముందు ముహూర్తం చూడ వలసిందని జ్యోతిష్కుడిని అడుగుతాడు. ఏమనుకోవాలి?

[—గోరాశాస్త్రి]

పక్రుద్దీన్ అహమద్‌కు శ్రద్ధాంజలి

హైదరాబాద్, ఫిబ్రవరి 14

మీర్‌జుల్లా కాలాక్షట్టజ్జీ సుధర్ కమిటీ ఆధ్వర్యంలో గత శనివారంనాడు సంతాప సమావేశం జరిపి రాష్ట్రపతి పక్రుద్దీన్ అలీ అహమద్ ఆకస్మిక మృతికి తీవ్ర సంతాపం వ్యక్తపరస్తూఒకతీర్మానం చేశారు. సంఘ అధ్యక్షుడు శ్రీ బి. నరసింహ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

తాండూరు

రాష్ట్రపతి ఆకస్మికమృతిపట్ల తాండూరు పత్రకసంఘ సభ్యులు ప్రగాఢ సంతాపం వ్యక్తపరిచారు.

బాలకొండ

బాలకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇటీవల రాష్ట్రపతి శ్రీ పక్రుద్దీన్ అలీ అహమద్ ఆకస్మికమృతికి సంతాప సమావేశం జరిగినది. గ్రామ ఉపసర్పంచ్ శ్రీ హనుమాన్‌సింగ్ ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు. పంచాయతీ సభ్యులు పలువురు పురప్రముఖులు రాష్ట్రపతి మృతికి సంతాపం ప్రకటించారు.

దేవరకద్ర

అత్మకూరు తాలూకా దేవరకద్ర గ్రామంలోని నేతాజీ యువజన సంఘం సభ్యులు ఇటీవల సంతాప సమావేశం జరిపి రాష్ట్రపతి మృతికి తీవ్రసంతాపంప్రకటిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

దేవరకద్ర యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇటీవల సంతాప సమావేశం జరిపి రాష్ట్రపతి మృతికి సంతాపం ప్రకటించారు

మహబూబ్‌నగర్

రాష్ట్రపతి శ్రీ పక్రుద్దీన్ అలీఅహమద్ ఆకస్మిక మృతిపట్ల మహబూబ్‌నగర్ జిల్లా బి.ఎస్.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎల్. నరసింహారావు తీవ్ర సంతాపం వ్యక్తపరిచారు.

వేములవాడ

రాష్ట్రపతి శ్రీ పక్రుద్దీన్‌అలీఅహమద్ ఆకస్మిక మృతికి వేములవాడలో రాష్ట్రి వెనుకబడిన తరగతుల మహాసభ అధ్యక్షుడు శ్రీ గోవర్ధన్‌యాదవ్ అధ్యక్షతన సంతాప సమావేశం జరిగినది. డాక్టర్ పసన్‌హరి శ్రీ తిరుపతిగౌడ్ ప్రభృతులు రాష్ట్రపతికి జోహారులర్పించారు. దుకాణాలు, హోటళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు.

కామారెడ్డి

రాష్ట్రపతి మృతిపట్ల కామారెడ్డితాలూకా స్వాతంత్ర్యయోధుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. బాలలింగం తీవ్ర సంతాపం ప్రకటించారు.

సిద్దిపేట

సిద్దిపేట లారీ యజమానుల సంఘం రాష్ట్రపతి శ్రీ పక్రుద్దీన్ అలీ అహమద్ ఆకస్మిక మృతిపట్ల రెండు నిముషాలు మౌనం పాటించి సంతాప ప్రకటించారు

దేవలమ్మ నాగారం

రాష్ట్రపతి ఆకస్మిక మృతికి రామన్నపేటలోని దేవలమ్మ నాగారంలోని లాల్‌బహాదూర్ యువజన సమాజ్ సంతాప సమావేశం జరిపింది.

నిర్మల్

నిర్మల్ డిగ్రీ కళాశాల అధ్యాపకవర్గం విద్యార్థులు రాష్ట్రపతి శ్రీ పక్రుద్దీన్ అలీ అహమద్ మృతికి సంతాపం ప్రకటించారు. ప్రిన్సిపాల్ శ్రీ అగర్‌వాల్, శ్రీ సూర్యారావు శ్రీ నరసింహారావు ప్రభృతులు ఉపన్యసించారు.

జగిత్యాల

జగిత్యాలలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ జి. మధుసూదన్, తదితర సిబ్బంది. రాష్ట్రపతి ఆకస్మిక మృతికి తీవ్ర సంతాపం ప్రకటించారు.

నారాయణపేట

ఆంధ్ర సారస్వత పరిషత్ నారాయణపేట కేంద్రం పరిశీలన పృవస్థానులు శ్రీ డి. శ్రీశైలం రాష్ట్రపతి మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తపరిచారు.

యంగ్ ఇండియా సొసైటి

రాష్ట్రపతి శ్రీ పక్రుద్దీన్ అలీఅహమద్ ఆకస్మిక మృతికి యంగ్ ఇండియా సొసైటి అధ్యక్షుడు శ్రీ ఎస్. రామానుజం రాష్ట్ర ముదిరాజ్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. నారాయణ, ప్రభృతులు తీవ్ర సంతాపం ప్రకటించారు.

పూల ప్రదర్శన వాయిదా

ఉస్మానియా విశ్వవిద్యాలయం పూలతోటల పెంపకం నిర్వహణకమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి రెండు రోజుల వరకు నిజామ్ కళాశాలలో జరుగవలసిన పూల ప్రదర్శనను రాష్ట్రపతి ఆకస్మిక మృతిపట్ల సంతాప సూచకంగా వాయిదావేశారని కమిటీ కన్వీనర్ శ్రీ జె. అశోక్‌కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి గృహంలో జరిగిన సంతాప సమావేశంలో రాష్ట్రపతి మృతికి సంతాపం ప్రకటిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

వావిలాల సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 14

రాష్ట్రపతి శ్రీ పక్రుద్దీన్ అలీఅహమద్ ఆకస్మికమృతిపట్ల అధికారభాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తీవ్ర సంతాపం వ్యక్తిపరిచారు.

టి.ఆర్.టి. కాలనీ

రాష్ట్రపతి అహమద్ హఠాన్మరణానికి చిక్కడపల్లి టి. ఆర్. టి కాలనీ ఇందిరా యువజన సంఘం ప్రగాఢ సంతాపం ప్రకటించింది. ఆయన ఆత్మశాంతికై రెండు నిమిషాలు మౌనం వహించారు.

నగర స్వాతంత్ర్య యోధుల ఫోరమ్

రాష్ట్రపతి శ్రీ పక్రుద్దీన్ అలీ అహమద్ ఆకస్మిక మరణానికి సంతాపం వ్యక్తపరుస్తూ నిన్న ఇక్కడ నగర స్వాతంత్ర్య యోధుల ఫోరమ్ సమావేశం జరిగినది. ఫోరమ్ అధ్యక్షుడు శ్రీ వి. హెచ్. దేశాయ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

తెలంగాణా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం

రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు తెలంగాణా నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అశోక్‌సింగ్ రాష్ట్రపతి ఆకస్మిక మరణానికి తీవ్రసంతాపం ప్రకటించారు.

18 న కూరగాయల దుకాణాలు మూసివేత

రాష్ట్రపతి శ్రీ పక్రుద్దీన్ అలీ అహమద్ ఆకస్మిక మృతిపట్ల హోల్‌సేల్ కూరగాయల వర్తకుల సంఘం తీవ్ర సంతాపం ప్రకటిస్తూ ఈ నెల 18 వ తేదీన కూరగాయల దుకాణాలను మూసివేయడానికి నిర్ణయించిందని ఈ సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ పి. లింగయ్య ఇక్కడ ఒక ప్రకటనలో తెలియచేశారు.

పెట్ బషీరాబాద్ యువజన కాంగ్రెస్ కమిటీ

రాష్ట్రపతి శ్రీ పక్రుద్దీన్ అలీ అహమద్ మరణం జాతికి తీరని లోటు అని పెట్‌బషీరాబాద్ యువజన కాంగ్రెస్ కమిటీ తీవ్రసంతాపం వ్యక్తపరిచింది.

తెలంగాణా వాల్మీకి సేవా సంఘం

తెలంగాణా వాల్మీకి సేవా సంఘం అధ్యక్షుడు శ్రీ కె. సాయన్న అధ్యక్షతన ఇక్కడ జరిగిన అత్యవసర సమావేశంలో రాష్ట్రపతి మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. బి. బలరామ్ ప్రభృతులు ఉపన్యసించారు.

రాష్ట్ర గిరిజనఉద్యోగుల సంఘం

రాష్ట్రపతి శ్రీ పక్రుద్దీన్‌అలీఅహమద్ ఆకస్మిక మృతిపట్ల రాష్ట్ర గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రంగారావు ప్రగాఢ సంతాపం వ్యక్తపరిచారు.

గంగపుత్రుల సంఘం

సత్తుపండిలోని గంగపుత్ర సంఘం, పీరాభిమన్యు యువజన భజనమండలి అధ్యక్షుడు శ్రీ జె. సుభాష్ రాష్ట్రపతి మృతికి సంతాపం ప్రకటించారు.

కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయం

రాష్ట్రపతి శ్రీ పక్రుద్దీన్ అలీఅహమద్ హఠాన్మరణానికి శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయం కార్యవర్గం ప్రగాఢ సంతాపం వ్యక్తపరుస్తూ గత శుక్రవారం నాడు జరిగిన సమావేశంలో ఒక తీర్మానం చేసినది.

జైళ్లలో ఖైదీలకు పనికి తగిన కూలీ చెల్లించే పథకం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (పి.ఎస్.ఎస్.)

రాష్ట్రంలోని వివిధజైళ్ళలోగల ఖైదీల నుండి తీసుకొనేపనికి కూలీ చెల్లించే పద్ధతిని ప్రవేశపెట్టే విషయం రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ పద్ధతి లేక పథకం క్రింద ఖైదీలలో చేయించే పనికి తగ్గట్టు వారికి కూలీ చెల్లించుతారు.

ఈ పథకాన్ని తొలుత ఏప్రిల్ నుండి చంచల్‌గూడాలోని సెంట్రల్ జైలులో ప్రవేశపెట్టుతారు. రాష్ట్రంలోని జైళ్ళలో ఖైదీలు వివిధ వృత్తులను నేర్చుతారు. జైళ్ళలోపల పరిశ్రమల ఉత్పత్తులను పెంచడానికి మార్కెటింగ్ అకౌంటింగ్‌ను చూడటానికి అదనపు సిబ్బందిని నియమించుతారు. లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ఈ ఉత్పత్తులు విక్రయింప చేస్తారు. జైళ్ళ పరిశ్రమలశాఖ పర్యవేక్షణలో ఖైదీలకు కూలీలను చెల్లించుతారు.

విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేత

సికింద్రాబాద్, ఫిబ్రవరి 14

లాల్‌బజారులోను, తిరుమలగిరి గ్రామంలోను రేపు ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటలవరకు విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేస్తారని విద్యుచ్ఛక్తిబోర్డు ఒకప్రకటనలో తెలియచేసినది.

మహబూబ్‌నగర్ త్యాగరాజ గానసభ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 14

స్థానిక త్యాగరాజ గానసభ కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు. శ్రీయుతులు బి. గోపాలం అధ్యక్షుడు, భోజరాజు, ఆర్. రామమూర్తి, ఉపాధ్యాల చంద్రయ్య ఉపాధ్యక్షులు, ఆర్. సూర్య నారాయణ ప్రధాన కార్యదర్శి, తిరుమల రావు. ఎన్.సి. లక్ష్మణాచారి అర్గనైజింగ్ సెక్రటరీలు, డి. ఎస్. రాఘవన్ కోశాధికారి.

రహమత్‌నగర్‌లో పాలకేంద్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 14

యూసఫ్‌గూడా రహమత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన పాల విక్రయ కేంద్రానికి రహమత్‌నగర్ బలహీనవర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ సి. నారాయణ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

సైదాబాద్ కాలనీలో నీటి సరఫరా

ఆర్యా!

సైదాబాద్ కాలనీలో బైలు గ్యారేజ్ పక్కన హౌసింగ్ బోర్డు వారు డి. టైప్ ఇళ్లను కట్టి సుమారు నలభైమంది గ్రేడు అమ్మబడ్డారు. ఆ ఇళ్లలో నీళ్ల వాడిన వాడకపోయిన మీటరు మనుగాలుడు. నీటిబిల్లులేని వారికి పన్నెండు, పదాయుడు బిల్లు వస్తున్నాయి. వారి పేర్లు నాలుగైదు ఇండ్లు ఒకే పుట్టిలకు ప్రశాంతత లోనివుండి. ఈ పాటల దాటికి విద్యార్థులు చదువులు స్వస్తి చెప్పవలసిన పరిస్థితి వస్తుంది. దేవాలయంలో వేసే పాటలు దేవాలయానికే పరిమితం చేసి ప్రశాంతత నెలకొల్పమని దేవాలయాధికారుల్ని, ప్రభుత్వాధికారుల్ని కోరుతున్నాను.

ఎమ్. కె. మూర్తి

యువజన

కరీంనగర్ అలయాలలో ప్రశాంతత

ఆర్యా,

మా గ్రామంలోని దేవాలయంలో ప్రతిదినం వేసే పాటలు (రికార్డులు)ఎటాపైన మైకులు పెట్టడంలో వినిపిస్తున్నవి. ఇట్లు ప్రశాంతత ఉండవలసిన పుణ్యస్థలాలు ప్రశాంతత లోనివుండి. ఈ పాటల దాటికి విద్యార్థులు చదువులు స్వస్తి చెప్పవలసిన పరిస్థితి వస్తుంది. దేవాలయంలో వేసే పాటలు

బోంబే డైయింగ్

అత్యద్భుత తగ్గింపు అమ్మకం

20%

తగ్గింపు–తువ్వాళ్ళు, ఫర్నిషింగ్‌లపై

20%

తగ్గింపు-నూలు చీరలు, డ్రెస్ ప్రింట్‌లపై

20%

తగ్గింపు-నూలు సూటింగ్‌లు, డెనిమ్‌లపై

20%

తగ్గింపు - కేంబ్రిక్, లాన్. పాప్లిన్, డ్రిల్ లాంగ్‌క్లాత్, కేసుమెంట్. డమాస్క్‌లపై

16%

తగ్గింపు-పోలియెస్టర్ షర్టింగ్‌లు, సూటింగ్‌లపై

నేరే కొనండి. అదాపెయ్యండి. శ్రేష్టమైన వస్త్రాలపై తప్పు తుగిలిన అన్నింటపైనా గొప్ప తగ్గింపు లభిస్తుంది.

క్రొత్త ఆకర్షణ! 16% తగ్గింపు ఇప్పుడు పోలియెస్టర్ చీరలపై కూడా లభిస్తోంది

తగ్గింపు అమ్మకపు తేది ప్రజల కోరికపై 28 వ. ఫిబ్రవరి వరకు పొడిగింపబడినది.

DD-1913

అమోదం హోల్‌సేల్‌డీలర్:- జాలూరి వీరేశలింగం కమర్షియల్ కార్పొరేషన్, జాలూరి మేన్షన్, జనరల్ బజార్, సికింద్రాబాదు-500003 ఫోన్: 72889, 72810 77158

అమోదిత రిటైలర్ స్టాకిస్టులు:- *అనంతపూర్:- లక్ష్మీ, సుభాష్‌రోడ్. *బోధన్: ఆనంద్ టవర్స్టాండ్ *చిత్తూర్:- అన్నపూర్ణ.11-3-12. తాలూకా ఆఫీస్‌స్ట్రీట్. *కడప:-పూర్ణచంద్ర వై.వి. స్ట్రీట్ *హన్మకొండ:-పీనన్, మెయిన్‌రోడ్. *హిందూపూర్:- జనత, మెయిన్ బజార్ *హైదరాబాద్:- అన్నపూర్ణ. 1-1-211. చిక్కడపల్లి * పతేచంద్ అండ్ సన్స్, సుల్తాన్‌బజార్ * కుందన్స్, లకిడీకాపూల్ * మిలన్, బషీర్‌బాగ్ *పారమ్జీ, కర్నూర్‌గట్టి * పుష్పాంజలి, తిలక్‌రోడ్, ఆబిడ్స్ * టిగర్‌బాగ్, నాంపల్లి స్టేషన్‌రోడ్. * జగిత్యాల:- తిరుమల, క్లాక్‌టవర్ దగ్గర * కామారెడ్డి:- బాలాజీ, సుభాష్‌రోడ్ * ఖమ్మం:- కళ్యాణ్, పరికాశరోడ్ * కరీంనగర్:- అపర్ణ, టవర్‌రోడ్ * కర్నూలు:- పద్మ, 18/30 నెహ్రూరోడ్. * కొత్తగూడెం:- శ్రీలక్ష్మి, స్టేషన్‌రోడ్ * మహబూబ్‌నగర్:- కల్పలత, 13 మున్సిపల్ బ్లాక్, క్లాక్‌టవర్ దగ్గర *నల్లగొండ:- శ్రీనివాస్, మెయిన్‌రోడ్ * నిర్మల్:- సింగార్, బస్‌స్టాండ్ దగ్గర * నిజామాబాద్:- నందినియా, జవహర్‌రోడ్. *సికింద్రాబాద్:- మ్యూజీస్, రాష్ట్రపతిరోడ్. *సూర్యాపేట: నెరజళ్ళ, మెయిన్‌రోడ్.*తిరుపతి:- బెస్టెక్స్, 3/4 చెర్లిస్ట్రీట్ * వరంగల్: వరుణ: శ్రీస్వామి వివేకానందరోడ్.

అమోదిత హోల్‌సేల్ డీలరు:-శ్రీ దుర్గాఎంటర్‌ప్రైజెస్. 192. వస్త్రలత. విజయవాడ. టెలిఫోన్ నెం. 76614. 74810

అమోదిత రిటైల్ స్టాకిస్టులు:-

* అమలాపురం:- దీప్తి, హైస్కూల్‌రోడ్. *అనకాపల్లి, రత్నా, నెహ్రూచౌక్ తగ్గర. *బీమవరం:- నవటెక్స్, మెయిన్‌రోడ్. *చిలకలూరిపేట:- బాలాజీ, క్లాక్‌టవర్ దగ్గర. * చీరాల:- శ్రీనివాస్, నేరెళ్ళ బిల్డింగ్. *ఏలూరు:- సన్‌టెక్స్, మెయిన్ బజార్. * గుడివాడ:- గోపాల్ మెయిన్‌రోడ్. * గుంటూరు:- న్యూన్యూటెక్స్- చిన్నమ్మ బిల్డింగ్స్, మెయిన్‌రోడ్, న్యూటెక్స్, బ్రాడీపేట, 3వ లైన్. *జగిత్యాల:- గ్రీన్ వ్యాలెస్, మెయిన్‌రోడ్; సోనా మెయిన్‌రోడ్ * నర్సరావుపేట:- న్యూసన్‌టెక్స్- గుంటూరుజిల్లా *నెల్లూరు:- సూర్యనారాయణ్ అండ్‌కంపెనీ, ట్రంక్‌రోడ్. *ఒంగోలు: సైన్‌టెక్స్, ట్రంక్‌రోడ్. *పాలకొల్లు:- రోనార్, మెయిన్‌రోడ్. *రాజమండ్రి:- వెంకటేశ్వర వస్త్రాలయ, మెయిన్‌రోడ్. * శ్రీకాకుళం:- శ్రీనివాస్, నెహ్రూరోడ్. * తణుకు కామ్‌టెక్స్, వేల్పూర్‌రోడ్. * తెనాలి:- లా టెక్స్, గాంధీచౌక్. * విజయవాడ:- అట్రెక్స్, జె. డి. హాస్పిటల్‌రోడ్. గవర్నర్‌పేట, రాడిక్, మెయిన్ బజార్. * విశాఖపట్నం:- గ్రీన్‌ప్లాన్స్, ఎల్లమ్మతోట, సోవియా, 28-15-134. మెయిన్‌రోడ్. * విజయనగరం:- కల్పలత, ఎం. జి. రోడ్.

DD-1913 (Tel)

ప్రధాని, ప్రతిపక్షాల మధ్య రేడియోచర్చ ఆచరణ సాధ్యంకాదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (సమాచార్)

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రధానికి, ప్రతిపక్షాలకు మధ్య ఆకాశవాణి టెలివిజన్‌ల ద్వారా బహిరంగంగా చర్చ జరగాలన్న ప్రతిపాదన ఆచరణ యోగ్యం కాదని, ఇక్కడ అధికారికంగా తెలియజేసారు.

జనతా పార్టీ నాయకులు గత వారం ప్రధానికి ఒక లేఖ వ్రాస్తూ ఇట్టి ప్రతిపాదన చేసారు.

లోగడి ఎన్నికల సమావేశంలో కూడా ఈ విధమైన చర్చల నిర్వహణకు ఉభయ పక్షాల మధ్య సంభాషణలు జరిగాయని, కాని ఎట్టి అంగీకారం కుదరలేదని అధికారులు పేర్కొన్నారు.

జనతాపార్టీ నాయకుల లేఖకు ప్రధాని త్వరలోనే సమాధానం ఇవ్వగలరని భావిస్తున్నారు.

నిర్బంధంలో ఉన్న ఉపాధ్యాయుల విడుదలకై విజ్ఞప్తి

కొల్హాపూర్, ఫిబ్రవరి 14 (సమాచార్)

అంతరంగికభద్రతాచట్టంక్రింద నిర్బంధంలో వుంచిన విశ్వవిద్యాలయోపాధ్యాయులను, ప్రిన్సిపాల్స్‌ను వెంటనే విడుదల చేయాలని మహారాష్ట్ర విశ్వవిద్యాలయోపాధ్యాయ సమాఖ్య కార్యవర్గం నిన్న తీర్మానం ఆమోదించింది.

అంతరంగిక భద్రతా చట్టం క్రింద నిర్బంధంలోవుంచిన 400 మంది విశ్వవిద్యాలయోపాధ్యాయులలో 152 మంది, నలుగురు ప్రిన్సిపాల్సులో ఇద్దరు ఇంకా నిర్బంధంలో వున్నారని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

రావల్పిండిలో తీవ్ర భూకంపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

రావల్పిండి, ఇస్లామాబాద్‌లలో నేటి ఉదయం భూమి తీవ్రంగా కంపించినట్టు పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

ఈ ప్రకంపన కొద్దినిముషాలు ఉన్నదని. అస్తినష్టంగాని, ప్రాణనష్టంగాని జేమీసంభవించలేదని ఆ రేడియో పేర్కొన్నది.

జైళ్లలో ఉన్న ఉద్యోగుల విడుదలకై సమాఖ్య విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (సమాచార్)

రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు వారి నాయకులు పలువురు ఇంకా జైళ్ళలో ఉన్నారని, వారిని విడుదల చేయించడానికి జోక్యం కల్గించుకోవలసినదిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య కేంద్ర కార్యవర్గం కోరింది.

ఈ కార్యవర్గం ఈ నెల 10, 11 తేదీలలో నాగపూర్‌లో సమావేశమైంది. రాజకీయ ఖైదీలనందరిని విడుదల చేస్తామని గత నెల 18న ప్రధాని పాలసీ ప్రకటన చేశారని కాని ఇంకా పలువురు జైళ్ళలో మగ్గుతున్నారని ఈ కార్యవర్గం పేర్కొన్నది.

అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు ఇక్కడ పత్రికలవారితోమాట్లాడుతూ, సమాఖ్య అధ్యక్షులు శ్రీ పి. ఎస్. కుకుల్ (యు. పి) త్రిపుర ఉద్యోగుల సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి శాసన సభ్యుడు శ్రీ అజయ్ బిశ్వాస్ మరికొందరు ఉద్యోగులు, జమ్మూ కాశ్మీర్‌కు చెందిన సంఘటన్ ప్రకాశ్, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర ఉద్యోగులు పలువురు ఇంకా జైళ్ళలో ఉన్నారని, రాజకీయ నాయకులను విడుదల చేసినప్పుడు వీరిని ఇంకా నిర్బంధంలో ఉంచడంలో న్యాయం లేదని అన్నారు.

సమాఖ్య కేంద్ర కార్యవర్గం ప్రధానివి కలుసుకొని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను చర్చించ దలుస్తున్నట్టు ఆయన చెప్పారు. అత్యవసరపరిస్థితి కాలంలో పలువురిని ఉద్యోగాల నుండి తీసివేయడం సస్పెండ్ చేయడం జరిగిందని, కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలు, అసమర్థులు, అవినీతి పరులని చెప్పి ఉద్యోగాల నుండి తొలగించడం వంటివి జరిగాయని, ధరల పెరుగుదలవల్ల తరిగి పోయిన వేతనాలకు పరిహారం ఇవ్వాలి: ఉన్నదని ఈ అంశాలన్నింటిని చర్చించ వలసి ఉన్నదని ఆయన తెలిపారు.

అహ్మదాబాద్, గాంధీనగర్ నుండి దళిత్ పాంథర్స్ పోటీ

అహ్మదాబాద్, ఫిబ్రవరి 14 (సమాచార్)

అహమదాబాద్, గాంధీనగర్ నియోజక వర్గాల నుండి లోక్‌సభ ఎన్నికలలో దళిత్ పాంథర్స్ సంస్థ పోటీచేయ నిశ్చయించింది. మొన్న జరిగిన ఈసంస్థ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.

సమసమాజ లక్ష్యసాధనకు బ్రాహ్మణ మహాసభ మద్దతు

కరీంనగర్ ఫిబ్రవరి 14

కులనిర్మూలనకు, సమసమాజ స్థాపనకు ప్రభుత్వం చేపట్టే అన్నిపథకాలను బలపరచాలని అఖిలాంధ్ర బ్రాహ్మణ మహాసభ తీర్మానించింది.

శ్రీ ఎస్ శంకర్‌రావు అధ్యక్షతన ఇటీవల జరిగిన మహాసభ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు ఒక తీర్మానం ఆమోదించారు. శ్రీ హెచ్. నరసింహశాస్త్రి, మెదక్ పేరిపాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థుల వేదపారాయణంతో సమావేశం ప్రారంభమైంది

నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పి.హెచ్. నాథ్ వైదిక సమర్పించారు. కేంద్రప్రభుత్వం 1969లో ఏర్పాటుచేసిన "పెరుమాళ్ల సదనం" నివేదికను ప్రస్తావిస్తూ ఆయన. బ్రహ్మణులు ఇతర వర్గాలవారిని పైకి రానివ్వనే అభిప్రాయాన్ని ఆయన ఖండించారు.

ఆర్థికంగా వెనకబడిన తరగతులవారికి కల్పిస్తున్న అన్నిరకాల సౌకర్యాలను బ్రాహ్మణులకికి కూడా కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. శ్రీ కె. కృష్ణమూర్తి పర్యవేక్షణలో ఈ క్రింది వారిని కార్యవర్గంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ ఎస్. శంకర్‌రావు ఉపాధ్యక్షులు శ్రీ టి. రామచందర్‌రావు శ్రీమతి పి. శారదానాథ్ కార్యదర్శి డాక్టర్ పి.హెచ్. నాథ్ సహాయ కార్యదర్శులు. శ్రీ ఎస్. రామకృష్ణారావు కుమారి. ఎ. వద్యజ కోశాధికారి శ్రీ ఎం. హనుమంతరావు.

భారతదేశంపట్ల కీన్యా ప్రజల గౌరవం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (సమాచార్)

భారతదేశంపట్ల, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీపట్ల కీన్యాప్రజలకు అమితమైన గౌరవాభిమానాలుకలవని ఆ దేశపు వార్తమంత్రి ఎక్యూరు ఆర్.ఎం. ఎమ్బులా అన్నారు.

దేశంలోని పలుపారిశ్రామిక కేంద్రాలను 15 రోజులపాటు సందర్శించిన అనంతరం ఆయన నిన్న ఇక్కడినుండి బొంబాయి మీదుగా వైరోబీకి ప్రయాణమయ్యారు.

సంస్థలపై నిషేధం తొలగించాలని సుబ్రహ్మణ్యస్వామి అభ్యర్థన

మద్రాసు, ఫిబ్రవరి 14

ఎన్నికలు న్యాయంగా జరిగితే తమ పార్టీ వచ్చే లోక్‌సభ ఎన్నికలలో మెజారిటీ సంపాదించగలదని ఆశిస్తున్నానని జనతా పార్టీ నాయకుడు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి నిన్న ఇక్కడ పత్రికావ్రతినిధుల గోష్ఠిలో అన్నారు.

జనతాపార్టీ కేవలం కొన్ని పార్టీల కలయిక మాత్రమే కాదని, దానికి అతీతమైనదని, కొన్ని సాంకేతిక కారణాల కారణంగా పార్టీ ఒకటిగా లీనం కాకపోయిన ఒకే పక్షంగా పనిచేస్తున్నదని ఆయన అన్నారు.

జనతాపార్టీ స్థాపించే ప్రభుత్వం సుస్థిరంగా వుంటుందని 1967నాటి పరిస్థితి మరల ఏర్పడదని అప్పుడు కొన్ని పార్టీలు ఒక్కటిగా చేరడం ఎన్నికల తర్వాత జరిగిందని ఇప్పుడు ఎన్నికలకుముందే ఈ కలయిక ఏర్పడిందని ఆయన అన్నారు.

మార్క్సిస్టుపార్టీతో జనతాపార్టీ ఎలా అవగాహనకు వచ్చిందని ప్రశ్నించగా ప్రతి పక్షాలలో చీలికలు నివారించి సాధ్యమయినంతవరకు ముఖ్యోద్దేశపుపోటీలు తొలగించడానికి ఇలా చేశామని ఆయన అన్నారు.

తమిళనాడులో సీట్ల సర్దుబాటు విషయములో డి.ఎం.కె.తో ఒప్పందంకుదరకపోవడానికి కారణమేమిటని ప్రశ్నించినందుకు ఆయన సమాధానంచెబుతూ, తమిళనాడు జనతాపార్టీ నాయకుడు శ్రీ సి. రామచంద్రన్ ఉన్నోణపుపోటీని నివారించడానికి ప్రయత్నించగలరని ఆశిస్తున్నారని అన్నారు.

రాజకీయ ఖైదీలను విడుదలచేసినట్లు ప్రభుత్వం చెప్పుకుంటున్నదిగాని ఇంకా 8000మందికిపైగా జనసంఘకార్యకర్తలు, తమిళనాడులో 80 మందితోసహా కారాగారాలలోఉన్నారు. రాజకీయ బందీలందరినీ వదిలిపెట్టి దేశరక్షణ నిబంధనలను రద్దు చేయాలని కోరుతున్నారు అని ఆయన అన్నారు.

అత్యవసరపరిస్థితి ప్రారంభంలో సంస్థలపై విధించిన నిషేధాన్ని తొలగించి అత్యంతకరమైన చట్టాలను రద్దు చేయాలని ఆయన కోరారు.

తాను బొంబాయినుండి పోటీ చేస్తున్నానని శ్రీ ఎస్.ఎం. జోషి ఈ సంగతిని ప్రకటిస్తారని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అన్నారు.

బీహార్‌లో కాంగ్రెస్ విజయం తథ్యమని సింగ్ ప్రకటన

పాట్నా, ఫిబ్రవరి 14 (సమాచార్)

పార్టీ నాయకులు కొందరు పార్టీ నుండి వేరై పోయినంత మాత్రాన లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ సాధించగల విజయానికి ఎట్టి భంగమూ వాటిల్లదని కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ శంకర్‌దయాళ్‌సింగ్ నిన్న ఇక్కడ అన్నారు.

బీహార్‌లో కాంగ్రెస్, సి.పి.ఐ. మధ్య ఎన్నికల సర్దుబాట్లు అవకాశాలు దాదాపు శూన్యమని ఆయన పత్రికా ప్రతినిధులతో అన్నారు.

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపిక చేయడంలో కేంద్ర ఎన్నికల కమిషన్ చాలా జాగ్రత్త తీసుకుంటున్నదనీ, ఎంపిక చేసిన అభ్యర్థులందరూ తమతమ నియోజకవర్గాల్లో ప్రజాదాహళ్యం మద్దతు ఉన్నవారేనని ఆయన అన్నారు.

ట్రివేంద్రమ్‌లో లోక్‌సభకు గోవిందన్‌నాయర్ పోటీ

ట్రివేంద్రమ్, ఫిబ్రవరి 14 (సమాచార్)

లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రం నుండి పోటీచేసే కమ్యూనిస్టు అభ్యర్థుల నలుగురిలో కేరళ విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఎం.ఎన్. గోవిందన్‌నాయర్‌ఒకరు. ట్రివేంద్రమ్ నియోజకవర్గం నుండి శ్రీ నాయర్ పోటీ చేస్తున్నారు.

UNION BANK OF INDIA
(A Government of India Undertaking)

వారు భారతదేశమంతటాగల తమ బ్రాంచీలలో

అగ్రికల్చరల్ ఫీల్డ్ ఆఫీసర్ల ఉద్యోగాలకు

తగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నారు

వయస్సు :- 31-3-1977 తేదీనాటికి 26 సంవత్సరాలకు మించి వుండరాదు. ఉన్నత వయోపరిమితికి సంబంధించి షెడ్యూలు కులాలు/జాతుల విషయంలో 5 సంవత్సరాలు మరియు ఉన్నత వెనుకబడిన తరగతుల లేదా అనుభవము లేదా ప్రత్యేక యోగ్యతకల అభ్యర్థుల విషయంలో మేనేజిమెంట్ వారి నిర్ణయానుసారం సడలింపు ఇవ్వబడును.

విద్యాయోగ్యతలు :- మంచి అకడమిక్ రికార్డులో 2వ తరగతి వ్యవసాయ డిగ్రీ- అగ్రికల్చరల్ ఎకనామిక్స్, అగ్రోనమి మరియు వ్యవసాయ విస్తరణవంటి రంగాలలో ప్రత్యేకత కోరదగినది. లేదా వ్యవసాయిక ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక బ్యూరో సంస్థలో కనీసం 3 సంవత్సరాల అనుభవముతో ఎకనామిక్స్ లేదా కామర్స్‌లో మాస్టర్స్ డిగ్రీ-సరిగ్గా విద్యారిత్యా మరియు ఇతర రంగాలలో ప్రత్యేకతగల షెడ్యూలు కులాలు/జాతుల అభ్యర్థులుకూడా దరఖాస్తు చేయవచ్చును.

ఇతరత్రా కావలసినవి :- ఇంగ్లీషు మరియు గుర్తింపబడిన ఒక ప్రాంతీయ భాషలో ధారాళంగా మాట్లాడే సామర్థ్యం. మోటారు సైకిలు మరియు ఇతర వాహనాలు నడపుట తెలిసివుండుట కోరదగినది.

ప్రొబేషనరీ గడువు :- ఒక సంవత్సరము.

బ్రాంచి వేతనము :- నెలకు సుమారు రు. 950/-లు. మరియు బ్యాంకు నిబంధనల మేరకు ప్రావిడెంట్‌ఫండ్, వైద్యసహాయము, ప్రయాణ సెలవు వంటి ఇతర సౌకర్యాలు.

రిజర్వేషనులు :- షెడ్యూలు కులాల వారికి 15% మరియు షెడ్యూలు జాతుల వారికి 7 % రిజర్వు చేయబడిన జాబితాకు దరఖాస్తుచేసే అభ్యర్థులు దరఖాస్తునందు స్పష్టంగా 'రిజర్వుడు జాతి' అని వ్రాయాలి. మరియు అవసరమైతే ఋజువును కూడా పొందుపరచాలి.

ఇతర నిబంధనలు :- (1) అభ్యర్థులు భారతదేశంలో ఎక్కడనైనా పనిచేయుటకు మరియు ట్రాన్స్‌ఫర్ చేయబడుటకు ఇష్టపడివుండాలి. భారతదేశంలోఎక్కడనైనా పనిచేయుటకు ఇష్టపడనివారుదరఖాస్తు చేయ పనిలేదు.

(2) బ్యాంకులలో లేదా ఇతర ప్రభుత్వ లేదా ప్రభుత్వరంగ సంస్థలలో ముందుగానే నియమింపబడి వున్నట్టి అభ్యర్థులు తమ దరఖాస్తులను ప్రస్తుత ఎంప్లాయర్లద్వారా అందచేయాలి

(3) ఎన్నుకొనబడిన అభ్యర్థులు 5 సంవత్సరాల గడువుపైకు ఈ బ్యాంకులో పని చేయనటుల బాండును వ్రాయాల్సి వుంటుంది. లేనిచో వారు ఈ బ్యాంకుకు రు 5,000/-లను చెల్లించవలసి వుంటుంది.

(4) లోగడనే షెడ్డ్ మరియు ఇంటర్వ్యూకు హాజరైనవారు దరఖాస్తు చేయనవసరం లేదు.

పై తెల్పిన నిబంధనలను సంతృప్తిపర్చని అభ్యర్థుల దరఖాస్తులు తిరస్కరింపబడును. టెస్ట్/ఇంటర్వ్యూకు ఎన్నుకొనబడిన అభ్యర్థులు తమ స్వంతఖర్చుపై హాజరవ్వాలి మరియు రు 15/-లు పరీక్షఫీజుగా చెల్లింపబడని వుంటుంది. (తిప్పి ఇవ్వబడదు.) పరీక్ష ఫీజు చెల్లించుటనుండి షెడ్యూలు కులాల/జాతుల అభ్యర్థులకు మినహాయింపులుండు. మరియు వారి నివాసస్థలంనుండి పరీక్ష/ఇంటర్వ్యూ జరిగేస్థలానికి వచ్చుటకు తిరుగు ప్రయాణం వారు ప్రయాణం చేసినమారానికి రైల్వే రసీదు చూపినట్లయితే రెండవ తరగతి రైల్వే ఛార్జీలుచెల్లించబడును. అయితే వారి నివాసస్థలంనుండిపరీక్ష/ఇంటర్వ్యూ జరిగే ప్రదేశానికి మధ్య దూరం 50 కిలో మీటర్లకు మించివుండవలెను. మరియు వారు నిరుద్యోగులై వుండాలి.

వాత పరీక్ష/ఇంటర్వ్యూకు పిలువబడుటకు అభ్యర్థికి కనీసార్హతలు అవసరంవవు. బ్యాంకు వారి ఎన్నిక మాత్రమే అవుతుంది. మరియు ఈ విషయానికి సంబంధించి ఎట్టి ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు. అభ్యర్థి ఏ విధంగానైనా ప్రచారం చేయుట అయోగ్యతగా పరిగణింపబడును.

పూర్తిస్కేల్ తెల్లకాగితంపై ఇంగ్లీషులో పూర్తిపేరు, మెయిలింగ్ చిరునామా, పుట్టిన తేదీ, విద్యాయోగ్యతలు (తరగతి, పొందినమార్కులు, చదివిన యూనివర్సిటీ వగైరాలు తెలిసినవాటాలు. అనుభవము, నివర్తించిన పదవి స్వభావము, ప్రస్తుత జీతాల్యుమెంట్లు. రిజర్వుడు కేటగిరికి చెందినచో ఆ వివరాలు, సంస్థలము వగైరాలను తెల్పుతూ దరఖాస్తులను కవరులోవుంచి, పైన 'అగ్రికల్చరల్ ఫీల్డ్ ఆఫీసర్ ఉద్యోగానికి దరఖాస్తు' అని పేర్కొంటూ ఆఫీసర్-ఇన్-చార్జ్, రిక్రూట్‌మెంట్ సెల్, పర్సనల్ డిపార్ట్‌మెంట్, సెంట్రల్ ఆఫీస్, 239, డాక్టర్ రిక్లమేషన్, నారిమన్ పాయింట్, బొంబాయి-400020 చిరునామాకు ఈ ప్రకటన ప్రచురించిన తేదీనుండి 10 రోజులలోగా అందచేయాలి.

We Help You Help Yourself

పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రా సర్కిల్, హైదరాబాదు-500001 వారికి దిగువ తెల్పిన విధంగా క్లైమ్‌స్కేలు క్లర్కులు, సార్టర్లు కావలెను.

క్రమ సంఖ్య	డివిజను పేరు	రిజర్వుడు కోటా	ఎస్. సి.	ఎస్. టి.	అర్హత గల అభ్యర్థులు దొరకనందున ఇతర రిక్రూట్‌మెంట్ సర్కిళ్ళ నుండి లభ్యత ఆధారంగా నియామకాలు	
	పోస్టులు					
1.	అనంతపూరు	1	1	–	–	85.80
2.	చిత్తూరు	–	1	–	–	–
3.	కడప	2	1	–	1	87.20
4.	భీమవరం	2	1	–	–	–
5.	ఏలూరు	4	1	–	–	–
6.	గుంటూరు	1	–	–	–	–
7.	హైదరాబాదు	13	3	1	1	–
8.	కరీంనగర్	5	2	1	1	79.57
9.	ఖమ్మం	2	1	1	–	77.14
10.	కర్నూలు	4	–	–	–	85 80
11.	మహబూబ్‌నగర్	2	1	1	–	83 20
12.	నంద్యాల	4	–	–	–	81 40
13	నల్గొండ	1	–	–	–	78 60
14.	నర్సరావుపేట	1	1	–	–	–
15	నెల్లూరు	2	1	–	–	87.80
16	సికింద్రాబాదు	1	–	–	–	77.71
17.	ఒంగోలు	2	–	–	–	–
18.	రాజమండ్రి	4	1	–	1	–
19.	శ్రీకాకుళము	1	1	–	–	77.75
20.	విజయవాడ	4	–	1	–	82 40
21.	విజయనగరం	3	–	–	–	81 40
22.	నిజాంబాదు హెడ్డాఫీసు	–	1	–	1	–
	ఆర్. ఎం. ఎస్.					
23.	'పి' డివిజన్ విశాఖపట్నం	4	1	1	–	79 40
24.	'ఆర్' డివిజన్ హైదరాబాదు	1	–	–	–	84 40
25.	హైదరాబాదు సార్టింగ్ డివిజన్ హైదరాబాదు	2	1	–	–	81.52

గమనిక : మార్పును బట్టి కాళీలు పుంటాయి.

తేదీపు స్కేలు : రు. 260-8-300-ఇఇ-8-340-10-360-12-420-ఇఇ-12-480. మరియు ఆనుమతింపబడిన ప్రకారం మామూలు అలవెన్సులు.

వయస్సు : 1-7-1977 తేదీనాటికి 18 మరియు 25 సంవత్సరాల మధ్యవుండాలి. ఉన్నత వయోపరిమితి (1) షెడ్యూలు కులాలు/జాతుల విషయంలో 5 సంవత్సరాలు మరియు (2) ఎక్స్ సర్వీస్‌మెన్. తూర్పుపాకిస్తాన్ నుండి వలస వచ్చిన వ్యక్తులు, బర్మా, సింహళం నుండి త్రిప్పివంపబడినవారు. గోవా, దామన్, దయ్యి నివాసులు మరియు కెన్యా, ఉగాండా, రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా నుండి వలస వచ్చిన కొన్ని ప్రత్యేక వర్గాల విషయంలో అమలులోగల నిబంధనలప్రకారం సడలింపు ఇవ్వబడును.

కనీస విద్యాయోగ్యతలు : గుర్తింపబడిన యూనివర్సిటీ, లేదా బోర్డు నుండి మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత.

ఎన్నిక : పై పరీక్షలో పొందిన మార్కుల నాధారంగా ఎన్నిక జరుపబడును. ఉన్నత విద్యాయోగ్యతలకు బోనస్ మార్కులు ఇవ్వబడును.

శిక్షణ గడువు : మూడు నెలలు. ఈ గడువులో నెలకు రు 80/-ల వంతున స్టయిపండ్ ఇవ్వబడును. మొదటి బ్యాచ్ 'ఆగస్టు 77' లో ఏర్పాటుచేయవచ్చును.

దిగువ వివరాలను తెల్లకాగితంపై ప్రాంతీ పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రాసర్కిల్ (రిక్రూట్‌మెంట్ సెక్షన్), హైదరాబాదు-500001, కార్యాలయానికి 2-3-77 తేదీలోగా చేరునట్లు పంపాలి.

1. పూర్తి పేరు. 2. పూర్తి పోస్టులు చిరునామా. 3. మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షనందు రికార్డు చేయబడిన పద్ధతిగా క్రిస్టియన్ ఎరాలో పుట్టిన తేది. 4. షెడ్యూలు కులం/జాతికి చెందినవారా: (ఎ) కులం మరియు మతం పేరు. (బి) జాతి పేరు (షెడ్యూలు జాతులను మాత్రమే). 5. ఎక్స్ సర్వీస్‌మెన్ అయితే డిశ్చార్జ్ సర్టిఫికేట్‌తోసహా రృవపర్చబడిన సర్టిఫికేట్ల కాపీలో వివరాలు. 6. మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షతో ప్రారంభిస్తూ విద్యాయోగ్యతలు. పరీక్ష పేరు, తీసుకున్న సబ్జెక్టులు. ప్రతి సబ్జెక్టులో పొందిన మార్కులు. మొత్తం మార్కులు, మార్కుల శాతం. యూనివర్సిటీ లేదా బోర్డు పేరు. ప్రావిజనల్ సర్టిఫికేట్లు (సక్రమంగా రృవపర్చబడినవి). వైద్య వివరాలు తెలియజేయాలి. (7) అభ్యర్థి తాను ఏ డివిజనుకు పరిగణింపబడాలను కొంటున్నాడో ఆ డివిజను మరియు బ్రాంచి పేరు (పోస్టులు/ఆర్‌ఎంఎస్) (8) రిజిస్ట్రేషన్ నెంబరు మరియు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ పేరు. రిజిస్ట్రేషన్ నెంబరు ఏ తేదీలో అంతమవుతుందో (EXPIRY) ఆ తేదీ. (9) దరఖాస్తుదారు సంతకం.

గమనిక :- (1) అభ్యర్థి అంచు/ఆమె దరఖాస్తుచేసే యూనిట్‌లో గల ఏ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లోనైనా రిజిస్టరై వుండాలి అభ్యర్థి తాను రిజిస్టరై వున్నట్టి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ అధీనంలోగల డివిజన్/యూనిట్‌కుమాత్రమే నియామకానికి దరఖాస్తు చేయాలి పోస్టుల/ఆర్‌ఎంఎస్ డివిజనుల జూనిస్డిక్షన్‌ను సమీపంలో గల ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ నుండి తెలుసుకోవచ్చును.

(2) ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ పేరు, రిజిస్ట్రేషన్ నెంబరును పేర్కొనని పక్షంలో దరఖాస్తు తిరస్కరింపబడును.

(3) సదరు రిజిస్ట్రేషన్ నెంబరు దరఖాస్తును అందజేసే సమయంనాటికి కొత్తది కాని పక్షంలో అట్టి దరఖాస్తు పరిశీలింపబడదు

(4) కనీస విద్యాయోగ్యతలు మెట్రిక్ లేదా సమానమైన పరీక్ష మార్కులు పొందువరకని పక్షంలో దరఖాస్తు పరిశీలింపబడదు.

(5) తాము ఎంచుకొన్న డివిజన్/యూనిట్ అనగా డివిజన్/బ్రాంచి పేరు (పోస్టులు/ఆర్‌ఎంఎస్) స్పష్టంగా పేర్కొనాలి ఏ డివిజన్/ఏ బ్రాంచి లేక ఈసర్కిల్‌లో పక్కనైనా అని పేర్కొంటూ వచ్చే దరఖాస్తులు తిరస్కరింపబడును. కాళీలసంఖ్య ప్రకటింపబడని డివిజన్‌కు దరఖాస్తును అందచేసిన. అట్టివి పరిశీలింపబడవు.

(6) మెట్రిక్యులేషన్ లేదా సమానమైన పరీక్షలో పేర్కొనని పక్షంలో పుట్టిన తేదీ (క్రిస్టియన్‌శకము)కి సంబంధించి ఎస్ ఎస్ ఎల్ సి మెమొటి పేజ/టి.సి. వగైరాల వంటి డాక్యుమెంటరీ నాక్ష్యాన్ని రృవపర్చబడిన కాపీల రూపంలో అ

లిలియన్ కార్టర్ తిరుగు ప్రయాణం

బొంబాయి, ఫిబ్రవరి 14 (సమాచార్)

అమెరికా అధ్యక్షుడు జిమ్మీకార్టర్ తల్లి మిస్ లిలియన్ కార్టర్ ఆమె మనవడు జేమ్స్ మిస్ కార్టర్ ఢిల్లీ నుండి స్వదేశం తిరిగి వెళుతూ నేటి సాయంత్రం ఇక్కడికి ఒక ప్రత్యేక విమానంలో చేరుకొన్నారు.

వారికి విమానాశ్రయంలో రాష్ట్రాంతర్గత సంక్షేమ మంత్రి శ్రీ ఎ. ఎస్. కస్తూరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ జె. బి. తిస్వాలా స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి అంత్య క్రియలకు హాజరయే నిమిత్తం వారు భారతదేశానికి వచ్చారు.

బొంబాయి హైగని అభివృద్ధికి 500 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (సమాచార్)

బొంబే హైలోకం చమురు గనిని అభివృద్ధి పరచడంలో మూడవ దశను పూర్తి చేయడానికై చమురు సహజవాయువు కమిషన్ 300 కోట్ల రూపాయల ఖర్చులో కూడుకొన్న పథకాన్ని తయారుచేసింది.

బొంబాయి హై నుండి తీరానికి క్రూడ్ ఆయిల్‌ను గ్యాస్‌ను తేవడానికి 250 కోట్ల రూపాయలతో రెండు పేర్పేరు పైప్ లైన్లను వేస్తారు ఇవి 160 కిలోమీటర్ల పొడవుంటాయి. ఈ పైప్‌లైన్ ఒక్కొక్కటి 28 అంగుళాల వ్యాసాన్ని కలిగి ఉంటాయి. ఈ పైప్‌లైన్లు వేసే పనిని అక్టోబర్‌లో ప్రారంభించి 1978 మే వరకు పూర్తి చేస్తారు.

చమురు సహజవాయువు కమిషన్ చైర్మెన్ శ్రీ ఎస్. బి. ప్రసాద్ ఈ సమాచారాన్ని తెలిపారు.

ఉత్తర తీరం వేసిన్‌లోకల చమురుగని నుండి వ్యాపార సరళిలో చమురు ఉత్పత్తిని వచ్చేవత్సరాలలోగా ప్రారంభించనున్నట్టు శ్రీ ఎస్.బి. ప్రసాద్ తెలిపారు. ఇక్కడి త్రవ్విన నాలుగు చమురు బావులలో ఒకదానిపై పడ్డపట్టే నెం చమురు ఉత్పత్తి నిమిత్తం ప్లాట్‌ఫారమ్‌ను అమర్చుతున్నారు

అమెరికా అధ్యక్షుడు జిమ్మీకార్టర్ తల్లి లిలియన్ కార్టర్ ఆదివారంనాడు ఢిల్లీలో రాష్ట్రపతి భవన్‌లో స్వర్గీయ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ సలీముద్దీన్ అలీదా బేగమ్‌ను కలుసుకొని పరామర్శించినప్పటి దృశ్యం.

కేరళలో 132 అసెంబ్లీ సీట్లకు అధికారపక్షం పోటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (సమాచార్)

కేరళ విధానసభ ఎన్నికలలో మొత్తం 140 స్థానాలలోను 132 స్థానాలకు ఐక్యంగా పోటీ చేయాలని అధికార సంఘటనపార్టీలు నిర్ణయించుకొన్నాయి.

ఆ అంగీకారం ప్రకారం కాంగ్రెస్ 54సీట్లకు, సి.పి.ఐ. 23సీట్లకు, కేరళ కాంగ్రెస్ 23 సీట్లకు, ముస్లిమ్‌లీగ్ 16 సీట్లకు, ఆర్. ఎస్. పి. 11 సీట్లకు పోటీ చేయగలవని తెలుస్తున్నది.

తక్కిన ఎనిమిది స్థానాల విషయమై ఇంకా ఎట్టి నిర్ణయం జరిగలేదు.

లోక్ సభ ఎన్నికలు

త్రివేంద్రం; కేరళ నుండి ఎనిమిది లోక్‌సభ స్థానాలకు, 37 విధానసభ స్థానాలకు మార్క్సిస్టుపార్టీ నేడు అభ్యర్థులను ప్రకటించింది.

రద్దయిన లోక్‌సభలో పార్టీనాయకుడుగా ఉండిన శ్రీ ఎ. కె. గోపాలన్‌పేరు ఈ జాబితాలో లేదు. ఆయన అనారోగ్యంగా ఉన్నారు. రాష్ట్రం నుండి ఎన్నికైన రెండవ అభ్యర్థి శ్రీ ఎం. కె. క్రిష్ణన్ ఈసారి విధానసభకు పోటీ చేస్తున్నారు. శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ ఈసారి పట్టంబి నుండి కాక అలత్తూరు నుండి విధానసభకు పోటీ చేస్తారు.

కోజికోడ్: మహారాష్ట్ర ముస్లిమ్ లీగ్ అధ్యక్షుడు కానన సభ్యుడు శ్రీ గులామ్ మొహమ్మద్ బనాత్‌వాలా కేరళలోని పొన్నా నియోజక వర్గంనుండి లోక్‌సభకు పోటీచేస్తారని ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

లోగడ కోజికోడ్‌కు లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించిన ఇండియన్ యూనియన్ ముస్లిమ్‌లీగ్‌అధ్యక్షుడు ఇబ్రాహీమ్‌సులేమాన్ సేట్ ఈసారి మలప్పురమ్ జిల్లాలోని మంజేరి నియోజకవర్గం నుండి లోక్‌సభకు పోటీ చేస్తారు.

ప్రజాతంత్ర కాంగ్రెస్ పక్షాన రాష్ట్రంలో 12 మందిపోటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 14

ప్రజాతంత్ర కాంగ్రెస్ రాష్ట్రశాఖ ఈ లోకసభ ఎన్నికలలో కనీసం 12 మంది అభ్యర్థులను నిలబెడుతుంది. నేటిరాత్రి జనతాపార్టీ నాయకులతో చర్చలు పూర్తి చేసిన తర్వాత ప్రజాతంత్ర కాంగ్రెస్ రాష్ట్రకార్యవర్గం 13వ తేదీన సమావేశమై ఆ అభ్యర్థులను ఖరారు చేస్తుంది.

రాష్ట్ర ప్రజాతంత్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొంతా లక్ష్మణ్ నేడు పత్రికల వారికి ఈ సమాచారాన్ని తెలిపారు. తమ పార్టీ అభ్యర్థులకు సింబల్‌పై జనతా పార్టీతో సీట్ల విషయం ఉండదని ప్రముఖపోటీ ఉండకుండా చూస్తామని ఆయన అన్నారు. గుంటూరులో జనతాపార్టీ నాయకులతో ఈనెల 12వ తేదీన చర్చలు సామరస్య వాతావరణంలో సమిపంలు పెట్టామని నేడు పూర్తిఅవుతాయని శ్రీ కొంతాలక్ష్మణ్ తెలిపారు. ఒకవేళ ఇప్పుడు ఏదైనా సీటు గురించి అంగీకారం రావకపోతే ఢిల్లీలో రెండుపార్టీల అగ్ర నాయకులన్నాయకరాలు అని ఆయన సమాధానం ఇచ్చారు. తాము తమకు గెలిచేఅవకాశాలున్న నియోజకవర్గాలలోనే ప్రజాతంత్ర కాంగ్రెస్ అభ్యర్థుల్ని నిలుపుతుందని ఈ పార్టీ రాష్ట్రశాఖ కార్యదర్శులు శ్రీ తె. రంగదాస్ శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి తెలిపారు.

ప్రతిపక్షాలకు తమ జీవులను ఇవ్వవద్దని ప్రయోగాలు జీవ యజమానులపై రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీఆర్.టి.సిలు వాత్తిడి తెస్తున్నారని వీరు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారానికై జిల్లాకొక మంత్రిని నియోగించడం అధికార దుర్వినియోగమని శ్రీ కొంతా లక్ష్మణ్ అన్నారు.

వెంకట్రాజీ చవాన్‌ల నామినేషన్లు

(1వ పేజీ తరువాయి)

చవాన్ (తిరుమణి) కూడా నేడు కరాడ్ నియోజకవర్గం నుండి నామినేషన్ దాఖలు చేశారు. ఆమె భర్త మరణానంతరం ఈ స్థానానికి 1973లో జరిగిన ఉపఎన్నికలో శ్రీమతి చవాన్ గెలుపొందారు.

బారామతి నియోజకవర్గానికి శ్రీ పై. ఓ. చవాన్‌తోపాటు ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ ఎస్. ఎ. సహస్త్రబుధి నామినేషన్ చేశారు.

కరణ్‌సింగ్

జమ్మూ: కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కరణ్‌సింగ్ ఉధంపూర్ నియోజకవర్గం నుండి పోటీ చేయడానికై నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

1967 నుండి శ్రీ కరణ్‌సింగ్ ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

కల్యాణసుందరం

మద్రాసు: భారత కమ్యూనిస్టుపార్టీ తమిళనాడు శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. కల్యాణ సుందరం తిరుచిరాపల్లి నియోజకవర్గం నుండి నేడు నామినేషన్ దాఖలు చేశారు.

శ్రీ కల్యాణ సుందరానికి డిఎమ్‌కె అభ్యర్థిగా తిరుచిరాపల్లి పట్టణశాఖ కార్యదర్శి శ్రీ క్షణం నామినేషన్ చేశారు. ఇంతవరకూ ఈ స్థానానికి ఇద్దరు సి.పి.ఐ., ఒక ఇండిపెండెంటు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

సి. పి. మాథుర్

మధురేశ్వర్: కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖమంత్రి శ్రీ చైతన్యప్రసాద్ మాథుర్ మథుర్ ఖండ్ లోక్‌సభ స్థానానికి నేడు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. బర్ఫఖాన్ స్థానానికి ప్రస్తుత కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. జగన్నాథరావు నామినేషన్ చేశారు.

రాజారామ్

డి. ఎం. కె. నాయకుడు మాజీ మంత్రి శ్రీ కె. రాజారామ్ నేడు సేలమ్ నియోజకవర్గం నుండి పోటీకై నామినేషన్ పత్రం దాఖలు చేశారు.

వెంకట్రామన్

మద్రాసు దక్షిణ నియోజకవర్గం నుండి లోక్‌సభకు పోటీ చేస్తున్న ప్లానింగ్ కమిషన్ మాజీ సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ నామినేషన్ పత్రాన్ని తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ప్రతిపాదించారు.

రామమూర్తి

మదురై నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న హరిజన్ట్ట నాయకుడు శ్రీ పి. రామమూర్తి దిండిగల్ నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్న రాష్ట్రీ హరిజన్ట్ట పార్టీ కార్యదర్శి శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యంకూడా నేడు నామినేషన్లు దాఖలు చేశారు.

వాణిజ్య భూమి

గతవారం నగరంలో బియ్యం ధర స్వల్పంగా పెరుగుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 14

ఈనెల 11వ తేదీలో అంతమైన వారంలో హైదరాబాద్ మార్కెట్‌లో అన్ని రకాల బియ్యం ధరలు పెరిగినవి. పాత కిచిడీ బియ్యంధర క్వింటాలుకు 248 రూపాయల నుండి 255 రూపాయలకు పెరిగింది. కొత్త కిచిడీల ధరకూడా 185 నుండి 190కి పెరిగింది. అయితే అక్కుల్ల కొత్తబియ్యం ధర 150 నుండి 160కు పెరిగింది.

తెల్లజొన్నల ధర తెలంగాణా మార్కెట్లలో తగ్గింది. పప్పుజొన్నల ధర కొంత పెరిగింది. సజ్జలధర పెరిగింది.

మిగతా పప్పులధరలో పెద్ద మార్పు లేకపోయిన కందులధర శెనగలధర పెరిగింది.

పేరుశెనగకాయల ధర పెరిగింది. ఆముదాల ధర తగ్గింది. నువ్వులధర పెరిగింది. మిర్చి ధర నగరంలో తగ్గింది వరంగల్‌లో పెరిగింది. నగరంలో ఉల్లిగడ్డల ధర పెరిగింది.

నగరంలో పేరుశెనగనూనె ధర ఈ వారంలో 840 నుండి 900 రూపాయలకు పెరిగింది, నువ్వులనూనె ధర వేయి రూపాయల నుండి 1060 రూపాయలకు పెరిగింది.

రాష్ట్రంలో బోకు మార్కెట్లలో వివిధ దినుసుల ధరలు క్రిందివిధంగా ఉన్నాయి:- హైదరాబాద్ ధరలు నేటివికాగా, జిల్లాలోని మార్కెట్లకు సంబంధించినంతవరకు 12వ తేదీ ధరలు ఇవ్వడం జరిగింది.

వడ్లు

నిజామాబాద్:సుచ్చులు98_90, అక్కుల్లు 92, బాసంగి 93.

బియ్యం

హైదరాబాద్: కిచిడీ ఒకటవరకం పాతవి 255, కొత్తవి ఒకటవ రకం 190, మసూరి ఒకటవరకం పాతవి 240, కొత్తవి ఒకటవ రకం 175, అక్కుల్లు ఒకటవరకం పాతవి 170, కొత్తవి 160.

జొన్నలు

హైదరాబాద్: తెల్లజొన్నలు 138, పప్పుజొన్నలు 110

నిజామాబాద్: తెల్లవి రు.120.

మొక్కజొన్నలు

హైదరాబాద్: స్థానిక రకం 108

నిజామాబాద్ : 99_25

రాగులు

హైదరాబాద్: 104.

సజ్జలు

హైదరాబాద్: 96.

గోధుమలు

హైదరాబాద్: బన్సీ 211,పర్వతి 176.

పప్పులు

కంది

హైదరాబాద్: 275

నిజామాబాద్ : 281_20

మినుము

హైదరాబాద్: 207

నిజామాబాద్ : 60

పెసర

హైదరాబాద్: 200

నిజామాబాద్: 187_05

శెనగ

నిజామాబాద్ : 160.

ఉలవ

హైదరాబాద్: 118

వేరుశెనగకాయలు

హైదరాబాద్ : పాత 280

ఆముదాలు

హైదరాబాద్ : 255

నువ్వులు

హైదరాబాద్ : 520

మిరపకాయలు

హైదరాబాద్ : నన్నపి 540

నిజామాబాద్ పేలిరకం 525, పెద్దవి 642.

పెద్దరకం వరంగల్ 525 బమ్మం 531.

పసుపుకొమ్ములు

హైదరాబాద్: 375.

పేలిరకం 415

నిజామాబాద్ : నన్నవి 334 గుండ్రనివి 327.

ఉల్లిగడ్డలు

హైదరాబాద్ : 74

నిజామాబాద్ : 68.

ధనియాలు

హైదరాబాద్ : 640

చింతపండు

హైదరాబాద్ : 350

బెల్లం

హైదరాబాద్: తాడేపల్లిగూడెం 1వ రకం 200, పెద్దక్ 2వ రకం 158

నిజామాబాద్ ఒకటవ రకం 162, రెండవ రకం 156

నూనెలు

హైదరాబాద్: వాయిదా

వేరుశెనగ నూనె కిలోకు రు. 3_80

పిట్టు టిన్నుకు 110/-

కోడిగుడ్లు

మెజెంజాహిమార్కెట్‌లో డజనుకు4_64

మూరగాయలు

నల్లికుండలో అలుగడ్డలు రు. 0_95, టమాటలు రు. 0_45 వంకాయలు రు. 0_25, పచ్చిమిరపకాయలు రు.1_75. హస్సాంగండ్ అలుగడ్డలు 1_00 టమాటలు 0_45. బెండకాయలు 1_30. వంకాయలు 0_30, పచ్చిమిరపకాయలు 1_50.

వెండి, బంగారం

బొంబాయి: స్పాట్ వెండి పందర్గాములకు ప్రారంభ ధర 1243 రూపాయలు, ముగింపుధర 1250 రూపాయలు.

స్టాండర్డు బంగారం పది గ్రాములకు స్టాండర్డ్ ధర 189 రూపాయలు, ముగింపు ధర 189 రూపాయలు.

క్రీడాభూమి

ఇంగ్లాండ్ 6/285

బొంబాయి, ఫిబ్రవరి 14 (సమాచార్)

భారతదేశం_ఇంగ్లాండుమధ్య ఇక్కడ జరుగుతున్న అయిదవ క్రికెట్‌టెస్టులో ఇంగ్లాండుజట్టు తన మొదటి ఇన్నింగ్సులో నేడు ఆటముగిసే వేళకు ఆరువికెట్ల నష్టానికి 285 పరుగులు చేసింది.

భారతదేశం మొదటి ఇన్నింగ్సు నిన్న 338 పరుగులకు పూర్తయింది.

స్కోరు వివరాలు: అమిస్ 50, బ్రేర్లీ 91, రాండాల్ 22, స్టెవర్ 14, గ్రేగ్ 57 (అవుటు కాలేదు), నాట్ 24, బోల్డ్ 4 లీవర్ 7 (అవుటు కాలేదు) అదనపు పరుగులు 16, మొత్తం ఆరు వికెట్లకు 285 పరుగులు.

బౌలింగ్ వివరాలు:

ఘావ్రీ 12_2_31_0

గవాస్కర్ 2_0_2_0

వేడీ 49_17_96_1

చంద్ర 26_5_67_2

ప్రసన్న 51_19_73_3

నేడు మూడవరోజు ఆటసాగుతున్న తీరును బట్టి చూస్తే టెస్ట్ డ్రా కావచ్చునని భావిస్తున్నారు.

విజ్జీ క్రికెట్‌లో ఉత్తర మండలం గెలుపు ఖాయం

హైదరాబాద్ ఫిబ్రవరి 14 (సమాచార్)

ఇక్కడ జరుగుతున్న విజ్జీట్రోఫీ క్రికెట్ ఫైనల్‌లో ప్రస్తుత ఛాంపియన్లు అయిన ఉత్తర మండలం తిరిగి గెలుపొందడం ఇంచుమించు ఖాయమైపోయింది.

ఉత్తర మండలం మొదటి ఇన్నింగ్సు స్కోరు 528(8 వికెట్లకు డిక్లేర్) పరుగులకు జవాబుగా తమ మొదటి ఇన్నింగ్సులో 125 పరుగులు మాత్రమే చేయగలిగిన పశ్చిమ మండలం జట్టు ఫాలో ఆన్‌లో ఆడి రెండవ ఇన్నింగ్సులో కూడా విఫలమై 189 పరుగులకే అయిదు వికెట్లు పోగొట్టుకొంది.

ఈ విధంగా పశ్చిమ మండలం గెలుపొందాలంటే రేపు 214 పరుగులు చేయవలసి ఉంటుంది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఇది అసాధ్యమని చెరేచెప్పనవసరం లేదు.

నగరంలో మహిళల క్రికెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 14

రాష్ట్ర మహిళల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ నెల 24వ తేదీ నుండి నగరంలో జాతీయ మహిళా క్రికెట్ టోర్నమెంటు జరుగుతుంది.

ఆకాశవాణి

బుధవారం 16-2-1977

హైదరాబాద్_ఎ

ఉదయం 6_10 భక్తిరంజని శ్రీశైల మల్లికార్జున సుప్రభాతం 8_30 చంద్రశేఖర పిళ్లారి నాటకం రాత్రి 7_45 వార్తా వాహిని 8_45 లలిత సంగీతం ఎ. సావిత్రి 9_45 ధ్వని-సాహిత్య పత్రికాకార్యక్రమం 10_30 కీర్తన 11_00 లింగోద్భవ మహాభిషేకం శ్రీశైలం నుండి ప్రత్యక్ష వ్యాఖ్యానం.

హైదరాబాద్_బి

ఉదయం 6_40 బలామప్రభాత్ శ్రీ తల్లోచనసింగ్ రాగిబృందం, రాత్రి 9 గంటలకు గాయన్ వాదన్.

యువవాణి

ఉదయం 7_10 ఆనంద్‌మోహన్‌హిందుస్తానీ గానం. 8_30 యువకుల కార్యక్రమంపై వార్తావాహిని.

విజయవాడ

6_40 సూక్తిముక్తావళి 7_30 నూతన సోపానాలు పెంచలయ్య 8_30 ద్రౌపదీ రామం- రూపకం, మధ్యాహ్నం 2_30 నాటినుండి నేటి దాకా-రూపకం.

రాత్రి 8 గంటలకు సాహితీ స్రవంతి 7_30 లలిత సంగీతం_ పల్లాది సూరిబాబు 9_45 నుండి హైదరాబాద్_ఎ వలె.

సప్తగిరి—అల్వాల్
16వ తేదీ మహాశివరాత్రికి అర్ధరాత్రి ప్రత్యేక ఆటలు
భూకైలాస్ రాత్రి 12 గంటలకు
పాండవవనవాసము రాత్రి 2_45 గంటలకు

లత—నాంపల్లి
16వ తేదీ మహాశివరాత్రి అర్ధరాత్రికి ప్రత్యేకఆటలు రాత్రి 1 గంటకు
మాయామచ్ఛీంద్ర
(ఈస్ట్‌మన్ కలర్)
ఎన్. టి. రామారావు, వాణిశ్రీ, కాంచన, కృష్ణ

కమల్
15, 16, 17 తేదీలు ఉ. 11_00 గంటలకు
భూకైలాస్
కా. ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు, జమున

సంగం
15, 16, 17 తేదీలలో
ఉ. 11_00 గంటలకు
దేవత
(సరికొత్త ప్రింటు)
కా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, కేలంగి

శాంతి
(ఎయిర్‌కూల్డు, హైదరాబాద్)
15, 16, 17 తేదీలు
ఉ॥ 11_15 గంటకు
బండరామండు
కా. ఎన్. టి. రామారావు, సావిత్రి, రాజనాల, నాగయ్య.

ప్రభాత్
15, 16, 17 తేదీలు
ఉ. 11_15 గంటలకు
సస్పెన్స్, హాస్య ప్రధాన చిత్రం:
పట్టుకుంటే పదివేలు
కా॥ చలం, గీతాంజలి, గుమ్మడి, సత్యనారాయణ, విజయలలిత

రవాత్
15, 16, 17 తేదీలు ఉ. 11_00 గంటలకు
పరమానందయ్య శిష్యుల కథ
కా. ఎన్. టి. రామారావు, కే.ఆర్. విజయ, ఎల్. విజయలక్ష్మి, సత్యనారాయణ, రాజబాబు

సుదర్శన్ 35 mm
15, 16, 17తేదీలలో
రోజూ ఉ॥ 11_15 గంటలకు
దేవుడు చేసిన మనుషులు
(సరికొత్త ప్రింటు)
కా॥ ఎన్. టి. రామారావు, కృష్ణ, విజయనిర్మల, జయలలిత, కాంచన

నేడే చూడండి
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30
గోపీకృష్ణ మూవీస్
"కృష్ణవేణి"
(ఈస్ట్‌మన్‌కలర్)
కా॥ కృష్ణంరాజు, వాణిశ్రీ, రాజబాబు.
రీగల్
(ఎయిర్‌కూల్డు, హైదరాబాద్)

సంగీత్ 70 ఎం. ఎం.
మహా శివరాత్రి ప్రత్యేక ఆటలు:
16_2_77 రోజున రాత్రి 12_30 గంటలకు
భక్త మార్కండేయ
(సరికొత్తకాపి)
కాంతారావు, రమణారావు, అంజలి మొ॥
రాత్రి 2_30 గంటలకు
శ్రీ కృష్ణ విజయము
(ఫస్ట్‌క్లాస్ కలర్) (సరికొత్తకాపి)
కా॥ ఎన్. టి. ఆర్, ఎన్. వి. రంగారావు, కాంతారావు, జయలలిత మరియు ప్రేమనగర్ హీరోయిన్లు.
మీ టికెట్లను ముందుగానే రిజర్వుచేసుకోండి
(R-6001)

జమీరుద్
16వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా రాత్రి 8_00 గంటలకు ప్రత్యేక ఆట
మైరావణ
రాంతారావు

జమీరుద్
16వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా రాత్రి 12_30 గంటలకు ప్రత్యేకఆట
విష్ణునారాయణ
ఎ. ఎస్. ఆర్. ఫామిలీ, రేలంగి

ఆఖరు 3 రోజులు మాత్రమే
మంజులాబారి
నీలువు దోపిడి
(సరికొత్తప్రింటు)
ఎన్. టి. రామారావు, కృష్ణ, జయలలిత, దేవిక, నాగభూషణం, పద్మనాభం, రాజబాబు, రేలంగి, సూర్యకాంతం.
బాలాజీ మూవీటాకీస్
రోజూ 3 ఆటలు 2_30 6_30 9_00

లత—నాంపల్లి
15, 16, 17 తేదీలలో
రోజూ ఉదయం 11_30 గంటలకు
కన్నకొడుకు
(సరికొత్త ప్రింటు)
నాగేశ్వరరావు, లక్ష్మి, కృష్ణంరాజు, రాజబాబు.

దీపక్
ఉదయం 11_15 గంటలకు
అంజలి
ఉదయం 10_15 గంటకు
రోజూ ఉదయం ప్రత్యేక ఆటలు కలవు.
"సత్యతిన్ నిళలిన్"
(మలయాళం) (పెద్దలకు మాత్రమే)

10వ సంయుక్తవారం!
సుదర్శన్_70ఎంఎం
(హైదరాబాద్)
(రోజూ ఉదయం ఆట మాత్రమే)
(ఆఖరి ఆట మాత్రమే)
అశోక్_నిజామాబాద్
తేదీ నుండి:
శ్రీనివాస నోబుల్
ఉప్పల్ పద్మప్రియ
కృష్ణమహల్
వాగ్దేవిమహల్

దివా
నేడు ఉ. 11_15 గంటలకు
జరిగిన కథ
కా॥ కృష్ణ, కాంచన, రాజబాబు, త్యాగరాజు
18_2_77 శుక్రవారం
మ్యాట్నీతో ప్రారంభమైన
సుదర్శన్ 70 ఎం.ఎం.
సీతారామకల్యాణం
నటరత్న, మహర్షి ఎన్. టి. రామారావు నటించిన అద్భుత పౌరాణిక చిత్రం:
కా॥ ఎన్. టి. రామారావు, కృష్ణ, జయలలిత, దేవిక, రాజబాబు, సూర్యకాంతం
రాముడు (హైదరాబాద్)
రోజూ 3 ఆటలు 2_30, 6_00, 9_30
నేడు 62వ రోజు
రోజూ 3ఆటలు: 2_30, 6_15, 9_30.
విజయలక్ష్మి జగన్ అప్సర
అమీర్‌పేట హైదరాబాద్ లాలీపాప్
అమర్ లక్ష్మి టాకీస్
చిలకలగూడ మధురానగర్
సెంట్రల్ టాకీస్ సుందరాంటాకీస్
బోయిగూడ కాప్రాగాంధీ
ఆఖరి 3 ఆటలు మాత్రమే
నేడు 89 వ రోజు
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30
సుదర్శన్ 70 ఎం.ఎం.
నోబుల్ ఎయిర్‌కూల్డ్ హైదరాబాద్
పద్మప్రియ బాలకృష్ణ
కరీంనగర్
రాధాకృష్ణ మహబూబ్‌నగర్
18వ తేదీ నుండి
జగన్
హైదరాబాద్
త్వరలో మీకు:
శాంతి మోతీమహల్
రామగుండం సంగారెడ్డి

దివా—(హైదరాబాద్)
16 2_77వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఆటలు
రాత్రి 12 45
పాండురంగ మహాత్మ్యం
రామారావు, అంజలి, టి. జగన్నాథ్
రాత్రి 3_15
సీతారామ కల్యాణము
రామారావు, రోజారమణి, గిరిజాదేవి

మహాశివరాత్రి సందర్భముగా రేపు ప్రత్యేక అర్ధరాత్రి ఆటలు కలవు
సుదర్శన్—70 ఎంఎం
12_45 నిముషాలు
"భీష్మ"
ఎన్. టి. ఆర్. అంజలి
3_15 నిముషాలు
"లవకుశ"
ఎన్. టి. ఆర్. అంజలి
సుదర్శన్—70 ఎం.ఎం.
12_45 నిముషాలు
"దీపావళి"
ఎన్. టి. రామారావు, సావిత్రి, నిమ్మకూరి రంగారావు
3_30 నిముషాలు
"శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం"
ఎన్. టి. రామారావు, సావిత్రి, నిమ్మకూరి

జనతా పార్టీ విదానాలపై నరసారెడ్డి నిశిత విమర్శ

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, ఫిబ్రవరి 14

కాంగ్రెస్ పార్టీ నుండి ఒకవ్యక్తి నిష్క్రమించడం వల్లగాని, మరొకవ్యక్తి చేరడం వల్లగాని పార్టీపై ఎటువంటి ప్రభావాన్ని చూపలేదని. ఇలాంటి సంఘటనలు ఇదివరకు ఎన్నో జరిగాయని రెవెన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నిన్న అన్నారు.

స్థానిక కాంగ్రెస్ భవన్‌లో నిన్న కాంగ్రెస్ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. పేద, మధ్య తరగతి వారి అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గైకొన్న చర్యలు ఆయన వివరించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విధానాలను జనతాపార్టీ గుడ్డిగా ప్రతిరేకిస్తున్నదని శ్రీ నరసారెడ్డి విమర్శించారు.

పేద వర్గాల ఆర్థిక పురోభివృద్ధికి ప్రభుత్వం గైకొంటున్న చర్యలను, రూపొందిస్తున్న శాసనాలు గ్రామప్రాంతాలకు వెళ్ళి ప్రజలకు తెలియ జెప్పాలని మంత్రి కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు.

రద్దయిన లోక్ సభ సభ్యుడు శ్రీ. ఎం. రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను పోటీపక్షాలు తెలియ జెప్పాలని అన్నారు. శ్రీ రామగోపాల్ రెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థిగా నిజామాబాద్ నుండి లోక్ సభకు పోటీచేస్తున్నారు. గత ఎన్నికలలో విధంగా ప్రస్తుతం కూడా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్‌కు విజయం చేకూర్చగలదని ఆయన ఆశాభావాన్ని ప్రకటించారు.

విధాన సభ సభ్యులు డాక్టర్ వి. చక్రధర్‌రావు, శ్రీ ఎం శ్రీనివాసరావు, పంచాయితీ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ మదుసూదన్‌రెడ్డి శ్రీ ఏస్. రామచంద్రారెడ్డి హరిజన నాయకులు శ్రీ జి. శేఖర్, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు ఎస్. వి. ఎల్. నరసింహారావు, రాజవీర్, సత్యనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ అభ్యర్థి ఘనవిజయానికి సంఘటితంగా కృషి చేయగలమని అన్నారు.

పంజాబ్ నుండి 9 స్థానాలకు అకాలీదళ్ పోటి

అమృత్‌సర్, ఫిబ్రవరి 14 (సమాచార్)

పంజాబ్ విధానసభలో ప్రస్తుత అకాలీదళ్ సభ్యుడు సర్దార్ మొహిందర్‌సింగ్ సయిన్‌వాలా ఫిరోజ్‌పూర్‌నుండి లోక్‌సభకు పోటీ చేస్తారు.

పంజాబ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు శ్రీ మొహిందర్‌సింగ్‌గిల్ కాంగ్రెసు అభ్యర్థిగా ఈ స్థానానికి పోటీచేస్తున్నారు.

పంజాబ్ నుండి తొమ్మిది లోక్ సభ స్థానాలకు పోటీ చేయడానికి అకాలీదళ్ అధిష్టానవర్గం నిర్ణయించినట్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజ్మేర్‌సింగ్ నిన్న ఇక్కడ పత్రికలవారికి చెప్పారు. పంజాబ్‌లోని మిగతా 4 స్థానాలు, చండీగఢ్‌లో ఒక స్థానం విషయంలో అకాలీదళ్-జనతాపార్టీ మరియు పార్టీతో పొత్తు కుదుర్చుకున్నట్టు ఆయన తెలిపారు.

ఆరు నంబర్ల టెలిఫోన్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 14

టెలిఫోను సౌకర్యాలు విస్తృతపరచే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రినుంచీ ఎర్రగడ్డ, సనత్‌నగర్ టెలిఫోను ఎక్స్ఛేంజీలలో ఆరు నెంబర్ల త్రిప్పి టెలిఫోనుచేసే పద్ధతి ప్రవేశపెడతారని హైదరాబాద్ టెలిఫోన్ల జనరల్ మేనేజరు నేడిక్కడ విడుదలచేసిన పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం హైదరాబాద్ టెలిఫోను ఎక్స్ఛేంజి లన్నిటిలోనూ ఐదు నంబర్ల పద్ధతే అమలులో ఉంది. కొత్తఏర్పాటు ప్రకారం, రెండు అంతెలో ప్రారంభమయ్యే టెలిఫోను నంబర్లన్ని ఇపుడు 26 తో ప్రారంభమవుతాయి. అందే రెండు తర్వాత ఆరు అంకెను చేరుస్తారు. ఈ రెండు ఎక్స్ఛేంజీలకు సంబంధించిన టెలిఫోన్లు చెడిపోయినపుడు ఇదివరకటి 1982 కు బదులుగా ఇపుడు 19826 కు ఫోనుచేసి తెలియబరచవలసి ఉంటుంది. హైదరాబాద్ టెలిఫోన్ల జిల్లాలోని వాడకందార్లు ఈ మార్పులను గమనించవలసిందిగా కోరడమైనది.

జల దృశ్యంలో ప్రజా తంత్ర కాంగ్రెస్ ఆఫీసు

హైదరాబాద్, ఫిబ్రవరి 14

ప్రజాతంత్ర కాంగ్రెస్ రాష్ట్ర శాఖ కార్యాలయాన్ని నిన్న పార్టీ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ నివాసమైన 'జల దృశ్యం'లో ప్రారంభించారు.

లోక్‌సభ ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల ఎంపికపై పరిశీలన ప్రారంభమైందని, పోటీ చేయగోరే అభ్యర్థులు ఈనెల 17వ తేదీలోగా దరఖాస్తు చేయాలని, పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన విధాన సభ సభ్యుడు శ్రీ కె. రంగదాస్ నేడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. అదేరోజున డాబితా సిద్ధం చేస్తారు.

పార్టీకిజిల్లా, తాలూకా, పట్టణస్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ రంగదాస్ ప్రకటించారు. ఈ విషయమై సెక్రటేరియట్‌రోడ్‌లోని శ్రీ కొండాలక్ష్మణ్ నివాసం 'జలదృశ్యం' చిరునామాతోసంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

ఆదం మాలిక్ ఆలస్యంగా ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

రాష్ట్రపతి అహమద్ మృతిపట్ల తన ప్రభుత్వం, దేశ ప్రజల సంతాపాన్ని తెలియజేయడానికి గాను ఇండోనేషియా విదేశాంగమంత్రి డాక్టర్ అదమ్‌మాలిక్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

ప్రస్తుతం టాంజానియా, కెన్యా, సౌదీ అరేబియాలలో పర్యటన జరుపుతున్న డాక్టర్ మాలిక్ జద్దా నుండి వచ్చారు. జద్దానుండి రియాద్‌కు వెళుతుండగా రాష్ట్రపతి ఆకస్మిక మరణవార్త అందినదని శ్రీ మాలిక్ విమానాశ్రయంలో పత్రికలవారికి చెప్పారు. స్వర్గీయఅహమద్ అంత్యక్రియలలో పాల్గొనాలని ప్రయత్నించానని కాని సకాలంలో చేరలేకపోయానని శ్రీ మాలిక్ విచారాన్ని వ్యక్తంచేశారు.

ఫక్రుద్దీన్ సమాధివద్ద ప్రార్థనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (సమాచార్)

మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్‌అలీఅహమద్ భౌతికకాయం ఖననం చేసిన సమాధిని ఒకేఒక పోలీసు తుపాకిని అడ్డుపెట్టుకొని నిన్నరాత్రల్లా కాపలాకాశారు.

నేడు తెల్లవారగానే పొగమంచు తొలగి ఉదయభానుని బంగారు కిరణాలు వేడెక్కే కొమ్మలగుండా మాజీ రాష్ట్రపతి శాశ్వతంగా విశ్రమించినసమీదుగా అనుసంధ్యగమ్మటంమీద పడగానే, ఇమామ్ ప్రార్థనలు జరిపారు. ఇమామ్ ఫక్రుద్దీన్ సమాధిపైన పూలదండ ఉంచి, అంత్యప్రార్థన పాఠాలు జరిపారు. ఆ ప్రార్థనలో అస్సురక్కుడికి వచ్చిన కొందరు ముస్లింలు కూడా పాల్గొన్నారు.

పొద్దెక్కినకొద్దీ వందలకొలది ప్రజలు - ఎక్కువమంది కార్యాలయాలకు వెళ్ళేవారు - మౌనంగా మసీదులో ప్రవేశించి, సమాధిని సమీపించి, తలలువంచి, పుష్పగుచ్ఛాలు వుంచారు.

నేడు ఉదయం మజార్ (సమాధి) దర్శనానికి వచ్చిన తొలి ముఖ్యవిదేశీయుడు ఇండోనేషియా విదేశాంగ మంత్రి ఈయన నిన్న అంత్యక్రియలకు రాలేకపోయారు. ఈయన సమాధిదగ్గరమౌగా ఫాతిహా (అంత్యప్రార్థన) జరుపుతున్న వారితో చేరారు.

ఎం.వి. భద్రంకు పలుకార్మిక సంఘాల మద్దతు

(ఆంధ్రభూమి విలేకరి)
విశాఖపట్టణం, ఫిబ్రవరి 14

విశాఖపట్టణం నియోజకవర్గం నుండి లోక్‌సభకు పోటీచేస్తున్న భారత కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ ఎం. వి. భద్రంను గెలిపించడానికి పలు కార్మిక సంఘాలు, పార్టీకార్యకర్తలు దీక్షాస్వీకారం చేశారు.

కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల ప్రచారం నిన్న ఇక్కడ ప్రారంభమైనది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సమాయత్తమైయ్యింది పార్టీ కార్యకర్తలు, పలు సంఘాలకార్మికులుహాజరయ్యారు. సి.పి.ఐ పట్టణశాఖకార్యదర్శి శ్రీ ఆంజనేయులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వి. వి. రామారావు. ఎం.వి. శంకర్‌రావు, ఎం. నరసన్న ఎం. అప్పలరాజు, శ్రీమతియోద ప్రభృతులు ప్రసంగించారు.

ఈ నియోజకవర్గంలో ముక్కోణపు పోటీ జరుగుతున్నది. జనతాపార్టీ టిక్కెట్టుపై శ్రీ తెన్నేటి విశ్వనాథం, కాంగ్రెస్ టిక్కెట్లుపై శ్రీ ద్రోణంరాజు, సత్యనారాయణ పోటీచేస్తున్నారు.

బొంబాయి కర్మాగారంలో ఘోరఅగ్నిప్రమాదం

బొంబాయి, ఫిబ్రవరి 14 (సమాచార్)

ఉత్తర బొంబాయిలోని పోతాయిలోని ఒక రసాయనాల కార్ఖానాలో నిన్న రాత్రి ఘోరమైన అగ్నిప్రమాదంజరిగి, గిడ్డంగిలో నిల్వవున్న రసాయనాల పదార్థాలు, రబ్బరు నిరకాలు, యంత్రసామగ్రి పూర్తిగా కాలిపోయాయి.

రెండుగంటలు పోరాడిగా మంటలు ఆరాయి.

ఎవరికీ గాయాలు తగలలేదు. దాదాపు 15 అగ్నిమాపక దళాలు ప్రమాదస్థలికి హుటాహుటిగా వెళ్ళాయి.

హెచ్చించిన ధరల చెల్లింపునకు పొగాకు వ్యాపార సంస్థల నిరాకరణ

భద్రాచలం, ఫిబ్రవరి 14 (ఎ.ఎస్.ఎస్)

స్థానిక పొగాకు వ్యాపారసంస్థలు వర్జీనియా పొగాకు కొనుగోలుకు సంబంధించి హెచ్చించినరేట్లను అమలు పరచడానికి నిరాకరించినందున భద్రాచలంలో 50 లక్షలకుపైగా విలువగల పొగాకు రైతుల వద్ద మూలుగుతున్నదని పొగాకు ఉత్పత్తి దారుల సంఘం ప్రాంతీయ విభాగం అధ్యక్షుడు శ్రీ శ్రీమంతుల గోపాలరావు నేడు తెలియచేశారు.

హైదరాబాదులో ఉన్న పొగాకు బోర్డు అధ్యక్షునినుండి టెలిగ్రాం వచ్చినందున సబ్‌కలెక్టర్ శ్రీ శిరోహీ పొగాకు కొనుగోలు దారులనందరినీ సమావేశపరచి, పొగాకు బోర్డు నిర్ణయాన్ని వెంటనే అమలు పరచకపోతే, రైతుల సహాయంకోసం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవలసి వస్తుందని స్పష్టపరచారు.

బోర్డు నిర్ణయించిన ధరలను అమలు పరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఈ సమస్య ఖుద్దున పరిష్కరించేట్టు చూడాలని సబ్‌కలెక్టరుకు పొగాకు బోర్డుకు మరొక టెలిగ్రామ్ పంపిందని శ్రీ గోపాలరావు తెలిపారు.

పొగాకుబోర్డు నిర్ణయాన్ని అమలు పరచడానికి జోక్యం చేసుకోవలసిందిగా ముఖ్యమంత్రికి పొగాకు బోర్డుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చెయిర్మన్‌కు తంతులు పంపారు. అలా జోక్యం చేసుకోకపోతే పొగాకు వుత్పత్తి దారులకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆయన తంతిలో పేర్కొంటారు.

ప్రభుత్వ సిబ్బందికి గృహవసతి కల్పనకై విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ఏ.ఎస్.ఎస్.)

అద్దెకొనుగోలు ప్రాతిపదికపై ప్రభుత్వ సిబ్బందికి తక్షణమే ఇండ్లు కేటాయించాలని రాష్ట్ర ట్రెజరీ ఆఫీసర్ల గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. నరసయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు.

ప్రభుత్వ సిబ్బంది కోసం గృహనిర్మాణ సంస్థ నొకదాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు గైకొన్న నిర్ణయంపట్ల ఆయన ఒక ప్రకటనలో హర్షం వ్యక్తపరిచారు.

యు.పి.బి.యల్.డి ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్‌లో చేరిక

లక్నో, ఫిబ్రవరి 14 (సమాచార్)

ఉత్తరప్రదేశ్ బి.యల్.డి. ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీకృష్ణ వాజపేయి పార్టీకి రాజీనామాఇచ్చి కాంగ్రెసులో చేరారు. కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ కార్యదర్శి ప్రకటించారు.

అదనపు పోలీస్ ఇనస్పెక్టరగా జనరల్ గా ఎరాడి

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (సమాచార్)

పోలీసు డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ శ్రీ కె. జి. ఎరాడి తాత్కాలికంగా అదనపు ఇనస్పెక్టర్ జనరల్‌గా ప్రమోషన్ పొందారు. ఆయన సు ఆంధ్రప్రదేశ్ హోమ్‌గార్డ్స్ ప్రథమ కమాండెంట్ జనరల్‌గా నియమించారు.

హోమ్‌గార్డుల ఉపయోగాన్ని విస్తృతం చేయడానికి గాను ఒక పూర్తికాలపు కమాండెంటును నియమించాలన్న కేంద్రప్రభుత్వ సూచనమేరకు ఈ ప్రమోషన్ జరిగింది. హోమ్‌గార్డ్స్ కమాండెంట్ జనరల్‌పదవిని అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ పదవితో సమానమైనదిగా ప్రకటించారు.

హంగెరీకి కాఫీ, పొగాకు, పళ్లు ఇతోదికంగా ఎగుమతి

బుడాపెస్ట్, ఫిబ్రవరి 14 (సమాచార్)

ఈ సంవత్సరం భారతదేశం నుండి హంగెరీ పెద్దమొత్తాన కాఫీ, పొగాకు, పద్నాలలో నిలువచేసిన పండ్లను దిగుమతి చేసుకుంటుంది.

కాఫీబోర్డు వైస్‌చైర్మన్ శ్రీ ఎం. వెంకటరత్నం నాయకత్వాన ముగ్గురు సభ్యుల ప్రతినిధివర్గం ఈ సందర్భంగా హంగెరీ విదేశ వాణిజ్య కంట్రోలర్ అధికారులతో చర్చలను పూర్తి చేసింది.

ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ భారతదేశంనుండి హంగెరీకి 800 టన్నుల కాఫీని, పొగాకును, ఆహారపదార్థాలను దిగుమతిచేసే విషయమై చర్చలు ప్రారంభించింది.

ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ సీనియర్ అధికారి శతవాన్ని అనుసరించి భారతదేశంనుండి ఇన్‌స్టెంట్ కాఫీ దిగుమతికి కూడా హంగెరీ అలోచిస్తున్నది. హంగెరీ ప్రస్తుతం దక్షిణ అమెరికాదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నది. భారతదేశపు అనాసపండ్ల తద్వారాలకు హంగెరీలో అధిక గిరాకిఉన్నదని. వాణిజ్య కార్పొరేషన్‌కు అనాసపండ్ల తద్వారం ఎగుమతికై పెద్ద ఆర్డరు దొరికింది.

ఈ ఎగుమతులు పదులుగా భారతదేశం హంగెరీనుండి ఉల్లిగడ్డల వాసన తయారుచేసే కర్మాగారాన్ని కొనుగోలు చేస్తుంది. వాసనగా మార్చిన భారతదేశపు ఉల్లిగడ్డలు పిడేపీ మార్కెట్లలో ఎక్కువగా అమ్ముడుపోయే అవకాశం ఉన్నది.

హంగెరీకి భారతదేశపు పొగాకు ఎగుమతిని గురించి కూడా ఈ ప్రతినిధివర్గం చర్చించింది.

హంగెరీ నుండి పిల్లలను బొమ్మలను భారతదేశం దిగుమతి చేసుకోవలసిన్నది.

వర్తమాన సంవత్సరంలో భారతహంగెరీ వాణిజ్యం 48 కోట్ల రూపాయల విలువ వరకు ఉండగలదని అంచనా. ఈ వాణిజ్యం మరికొంత పెరుగవచ్చు. గత డిసెంబర్‌లో కుదిరిన తొమ్మిది కోట్లరూపాయల ఒప్పందాన్ని అనుసరించి హంగెరీకి భారతదేశం నాలుగేళ్ళపాటు పాదరసాన్ని సరఫరాచేస్తుంది. ఈ ఒప్పందం క్రిందే భారతదేశానికి హంగెరీ 32 లక్షల రూపాయల విలువచేసే పాదరసాలు తయారుచేసే యంత్ర సామగ్రిని సరఫరా చేస్తుంది. భారతదేశం, హంగెరీకి తోళ్ళతో తయారు చేసిన ఉరుపుల్ని సరఫరాచేస్తుంది.

కాంగ్రెస్ అభ్యర్థికి వేములవాడ యువకుల మద్దతు

వేములవాడ ఫిబ్రవరి 14

కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎం. సత్యనారాయణరావుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వేములవాడ సమితి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మరికొందరు యువజనులు ఈనెల 6వ తేదీన సమితి కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశమై తీర్మానించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అభ్యుదయవిధానాలకు పలితంగానే గతదశాబ్దాల దేశం ప్రగతి సాధించగలిగిందని ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీ యే ఏకైక నాయకత్వమే సరియైనదని వారు ఉద్ఘాటించారు.

సమావేశానికి సమితి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సిహెచ్. భగవంతరావు అధ్యక్షత వహించారు. సిరిసిల్ల సూపర్ బజార్ చైర్మన్ శ్రీ జి. ప్రకాశం, సమితియువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ పట్నం వెంకటేశం, ప్రధ్యాకార్యదర్శి శ్రీ పజలుర్రహమాన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

ప్రధాని అభ్యుదయ విధానాలను గ్రామ గ్రామాన ప్రచారం చేయడానికి గ్రామ కమిటీలు వేయాలని యువశక్తిని సమీకరించాలని తీర్మానించారు.

అదిలాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచార సన్నాహాలు

బోథ్, ఫిబ్రవరి 14

అదిలాబాద్‌జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశం ఈ రోజే అదిలాబాద్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అర్జునరావు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం గురించి నిర్ణయాలు తీసుకుంటారు. ఈ జిల్లాకు ప్రచారం నిర్వహించే దాధ్యత రెవిన్యూ మంత్రి శ్రీ పి. నర్సారెడ్డి నిర్వహిస్తారని రాష్ట్ర కాంగ్రెస్ సంఘం ప్రకటించింది. అదిలాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ జి. నర్సింహారెడ్డి పోటీచేస్తున్నారు.

జనతాపార్టీ కూడా ఇక్కడ పోటీచేయాలని నిర్ణయించినట్టు తెలుస్తున్నది. కాని ఇంకా అభ్యర్థి పేరు ప్రకటించలేదు. ఇండిపెండెంట్ అభ్యర్థి కూడా ఇక్కడ పోటీకి ఉంటారని అనుకుంటున్నారు.

యువజన కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో ముఖ్యమైన భాగంగా ఉంటుంది. జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ఏప్రాంతంలో ఎపుడు ప్రచారకార్యక్రమం నిర్వహించాలో నిర్ణయిస్తారు. జిల్లా జట్టుకు శ్రీ పి.నర్సారెడ్డి నాయకుడుగా వ్యవహరిస్తారు.

సి.పి.ఐ. అభ్యర్థిని ప్రకటించకపోవడంతో ఇక్కడ వారు పోటీచేయరని తెలుస్తున్నది. వారు కాంగ్రెస్‌నే బలపరిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అభ్యర్థి విషయం చర్చించే నిమిత్తం జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ శంకర్‌రావు రాష్ట్ర సమితిలో కలిసేందుకు నగరానికి వెళ్ళారు. జిల్లాలో రాజకీయ సంరంభం ఎన్నికలు దగ్గరపడేకొద్దీ పెరుగుతున్నది.

పోతుకూచికి సన్మానం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 14

ఇటీవల చీరాలలోని వి. ఆర్. యస్. అండ్ వై. ఆర్.యస్, కాలేజి రజతోత్సవాల సందర్భంలో రెండవ రోజు ప్రముఖ కవయిత్రి, కవి. సాహితీచైతన్య శ్రీ పోతుకూచి సాంబశివరావును శాలువతో, సూటపదహార్లు యిచ్చి సత్కరించారు. శ్రీ పోతుకూచి "నవసమాజానికి కవుల సందేశం" అను అంశంపై స్వీయకవిత పదివినిపించారు.

ఇదేసభలో శ్రీయుతులు గజ్జెల పల్లారెడ్డి, శ్రీమతి ఉటుకూరి లక్ష్మీకాంతమ్మ, శ్రీమతిహేమలతా లవణం, ధార, భగవాన్ తుమ్మల మున్నగువారు సన్మానాలు పొందారు.

నకిలీ ఆయుర్వేద ఇంజెక్షన పట్టివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 14

మధ్యప్రదేశ్‌లో లైసెన్సు లేని ఒక వ్యాపారి ఆయుర్వేద విధానంలో తయారు చేసి మరొక పేరుతో చలామణి చేస్తున్న ఇంజెక్షన్లు నగరంలోని ఒక మందుల షాపులో దొరికాయి. వెయ్యి రూపాయలు విలువ చేసే ఈ సరుకును ఆహార ఔషధ నియంత్రణాధికారులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. హనుమంతరావు వర్యాత్త జరుపుతున్నారు.

జంతుబలి నిరోధానికి ఆర్య సమాజం కృషి

హైదరాబాద్, ఫిబ్రవరి 14

సూర్యాపేట సమీపంలోని దురాజుపల్లి గట్టుమీద శ్రీ లింగమంతులస్వామి దేవస్థానం వద్ద ఈ నెల 6,7 తేదీలలో జరిగిన జాతరలో సూర్యాపేట ఆర్యసమాజ కార్యకర్తలు జంతుబలి, మద్యపానం నిషేధించవలసిందిగా ప్రచారం సాగించారు. ఆర్య సమాజ ప్రచార్ శ్రీ పాలువాయి పుట్టయ్య, మంత్రి శ్రీ యాదా జనార్దన్ నేతృత్వంలో కార్యక్రమం జరిగింది. ప్రచారంవల్ల ప్రజలకుడైన ఒక యాదవుడు ఇకనుండి మద్య మాంసాలను సేవించనని ప్రమాణం చేశాడు.

నిరుడు జాతీయాదాయం 8.8 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

1975-76వ సంవత్సరంలో జాతీయాదాయం 8 పాయింటు 8 శాతం పెరిగినట్టు కేంద్ర గణాంకశాఖ నేడిక్కడ ప్రచురించిన వివరాలలో వెల్లడయింది. తలసరి ఆదాయం 6 పాయింటు 6 శాతం పెరిగింది.

1974-75లో జాతీయాదాయం పాయింటు 2 శాతం పెరగగా, తలసరి ఆదాయం ఒకటి పాయింట్ ఏడుశాతానికి పడిపోయింది.

1974-75లోనికరజాతీయాదాయం219వ2 కోట్ల రూపాయలుగా అంచనా చేశారు. 1960-61లో తలసరి ఆదాయం 366 రూపాయలు.

ఆహారధాన్యాలఅధికోత్పత్తిమూలంగానే 1975-76 వ సంవత్సరంలో గణనీయంగా జాతీయాదాయం పెరగడానికి వీలుకలిగింది.

1974-75లో 95లక్షల 98 వేల 30వేల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తికాగా 1975-76లో ఈ ఉత్పత్తి 125లక్షల 80వేల టన్నులకు పెరిగినదని ఈ గణాంకాలవివరాలలో వెల్లడించారు. 1975-76లో వ్యవసాయరంగం నికర ఉత్పత్తిలో 13 పాయింట్ 2శాతం పెరుగుదలను చూపింది.

అనేక ఇతర రంగాలలో ఆదాయం కూడా నిరుడు ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. వీటిలో ప్రధానంగా పేర్కొనదగినవి బ్యాంకింగ్, కీమా, విద్యుచ్ఛక్తి, గ్యాస్, నీటిసరఫరా, రైల్వేలు, గనులు.

ప్రస్తుత ధరల ప్రకారం 1975-76 లో జాతీయాదాయం60298కోట్ల వద్ద నిలిచింది. తలసరి ఆదాయం 1005 రూపాయలు. 1974-75 లో జాతీయాదాయం 58137కోట్ల రూపాయలు కాగా, తలసరి ఆదాయం 989 రూపాయలుగా అంచనా చేశారు. 1975-76 లో నిత్యావసర సరకులపై ప్రభుత్వ వ్యయం ప్రస్తుతధరల ప్రకారం 55,538 కోట్ల రూపాయలుగా అంచనా చేశారు, 1974-75లో ఈ వ్యయం 53,777 కోట్లు. నిరుడు పొదుపు మొత్తాల సేకరణ కూడా 10,018 కోట్లకు పెరిగింది. అయితే ప్రయివేటు కంపెనీల రంగంలో పొదుపు ఆదాయం పడిపోయింది.

టాంజానియా మంత్రివర్గంలో భారీ మార్పులు

దారుస్సలాం, ఫిబ్రవరి 14

టాంజానియా ప్రభుత్వంలో నిన్న భారీ మార్పులు జరిగాయి. రక్షణ మంత్రిగా ఉన్న ఎడ్వర్డ్ సోకోయినికి ప్రధాన మంత్రి పదవిని, ప్రధానిగా ఉన్న రషీది కవాకాకు రక్షణమంత్రి పదవీ బాధ్యతలను టాంజానియా ప్రెసిడెంటు డాక్టర్ జూలియస్ నైరేరే అప్పగించారు.

దారుస్సలాం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ నెక్వాస్ అధికార పార్టీ జాతీయ కార్యవర్గ కార్యదర్శిగా నియమితులయ్యారు.

నైజీరియాలో టాంజానియా హైకమిషనర్‌గా ఉన్న జెన్ ఎమ్‌కాపాను విదేశాంగ మంత్రిగా నియమించారు. ఆయనస్థానంలో ఇబ్రహీం కదుమా నియమితులయ్యారు. మంత్రివర్గంలో 8 మంది కొత్తమంత్రులను ప్రెసిడెంటు నియమించారు.

సూర్యాపేట తాలూకాలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

సూర్యాపేట, ఫిబ్రవరి 14

సూర్యాపేట తాలూకాలో లోక్‌సభ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లన్నింటినీ పూర్తి చేసినట్లు తహసీల్దారు శ్రీ సి.సత్యం తెలిపారు.

సూర్యాపేట, తుంగతుర్తి శాసనసభ నియోజక వర్గాలు రెండింటికి కలిపి మొత్తం లక్ష 77 వేల 732 మంది వోటర్లు ఉన్నారని అన్నారు. ఈ నెలాఖరు వరకు 480 మంది ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు తగిన శిక్షణ నివ్వగలమని ఆయన అన్నారు.

నూతన విద్యావిదానానికి మహారాష్ట్రలో వ్యతిరేకత

కొల్హాపూర్, ఫిబ్రవరి 14 (సమాచార్)

మహారాష్ట్ర విశ్వవిద్యాలయాల సమాఖ్య వైస్‌చాన్సలర్ రెండవ సమావేశం నూతన విద్యావిధానాన్ని ఇప్పటికిగల పలు మహారాష్ట్రలో ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేసింది.

ఈ సమాఖ్య కార్యవర్గం నేడు సమావేశమై నూతన పద్ధతి విద్యావిధానం పేద విద్యార్థులకు, గ్రామీణ విద్యార్థులకు హానికరమని తీర్మానించింది.

అంతేకాక, ఈ నూతన పద్ధతి కళాశాల విద్యాలంగలో మౌలికమైన మార్పులు తెస్తుందని, ఉన్నత విద్యాలయాలలో ప్రమాణాలు పడిపోతాయని ఈ తీర్మానంలో వివరించారు.

ప్రభుత్వ విధానాలకు సివిల్ అసిస్టెంట్ సర్జన్ మద్దతు

హైదరాబాద్, ఫిబ్రవరి 14

సర్వీసు కమిషన్ ద్వారా ఉద్యోగాలను క్రమబద్ధం చేసుకోవాలనుకుంటున్న రాష్ట్రస్థాయి సివిల్ అసిస్టెంట్ సర్జన్ల ఉద్యోగాల నుండి తొలగించడం జరిగిన ఇవ్వని హామీపట్ల రాష్ట్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సమాఖ్య ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు, ఆరోగ్యమంత్రి శ్రీ రాజమల్లుకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయం మరికాల అమలులో లోపభూయిష్టమైనది. ప్రభుత్వానికి పూర్తి పద్ధతిని అందజేయాలనుకుని ఈ సమాఖ్య ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

డాక్టర్ పి. మధుసూదనరావు, డాక్టర్ బల్‌దేవ్‌సింగ్ యాదవ్, డాక్టర్ ఎమ్.ఎల్. కాంతారావు ఆరోగ్య కార్యదర్శి శ్రీ ఎ.సి. గంగోపాధ్యాయను, డైరెక్టర్ కార్యదర్శి శ్రీ రాధుపాటిల్ కృష్ణస్వామిని తమకు పై విషయాన్ని గురించి చర్చించారు.

పెద్దపల్లి జూనియర్ ఇంజనీర్ల సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)
పెద్దపల్లి, ఫిబ్రవరి 14

రాష్ట్ర జూనియర్ ఇంజనీర్ల సంఘం పెద్దపల్లి శాఖ కార్యవర్గానికి కార్యదర్శిగా శ్రీ పి. నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీ కె. భూపతిరెడ్డి, కోశాధికారిగా శ్రీ పి. మోహన్‌రెడ్డి ఎన్నికైనారు. మరో ఐదుగురిని కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

స్వాధీనంతో ఆఖరి వేలం

20-2-77 ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాగూడలో లోటువద్ద నెం. 5-9-1048 వద్దా ఇల్లు చివరిసారిగా 2 దాగాలుగా లేక ఒకే మొత్తంగా వేలం వేయబడును.

సంప్రదించండి:
నేషనల్ ప్రాపర్టీ సేలర్స్
గవర్నర్ కాంపౌండ్, కామత్ హోటల్ ప్రక్కన, నాంపల్లి స్టేషన్‌రోడ్ హైదరాబాద్.

(Khan & Sons)

సమస్త రోగములకు ఉత్తమ సిద్ధవైద్యం!
హస్త ప్రయోగం, స్త్రీప్రసంగము
పిల్లలు నిల్లకుడు, నిస్సంతు నిర్మూలము, అందు వ్యాధులకు శ్రేష్ఠదేశ మూలి (ఎల

విజయవంతమైన 14వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-00, 6-00, 10-00
"చిత్రాణి"లో 2-00, 6-00, 9-45

కృష్ణ పద్మనాభం
కురుక్షేత్రము
పద్మనాభం

సుదర్శన్-35 ఎం. ఎం. ఎయిర్‌కూల్డు, హైదరాబాదు
చిత్రాణి సికింద్రాబాద్
దుర్గాకళామందిర్ వరంగల్
రాఘవమహల్ ఖమ్మం
నటరాజ్ మహబూబ్‌నగర్
రేపటి నుండి:-
అన్నపూర్ణ-జగిత్యాల రామా-కొత్తగూడెం సాయిబాబా-కోదాడ

నేడే చూడండి నేడే చూడండి

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30.

వెంకటేశ ఎయిర్‌కండిషన్డు, హైదరాబాద్
శ్యామ్ ఎయిర్‌కండిషన్డు హైదరాబాద్
శోభన బాలానగర్
అలంకార్ సికింద్రాబాద్
రాజరాజేశ్వరి-వరంగల్
కార్తీయ-వరంగల్
సుందర్-ఖమ్మం
వెంకటేశ్వర-కరీంనగర్

అడ్వాన్సుబుకింగ్:-అన్నిథియేటర్లలోనూ రోజూ ఉ॥ 11గంటలనుండి మ॥ 1 గంటవరకు సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు పైతరగతులకు కలదు

23 నుండి అహోబలంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

అహోబలం, ఫిబ్రవరి 14

వైష్ణవాళ్వారులలో ప్రాచీనుడైన తిరుమంగైయాళ్వారు మంగళాశాసనం పొందిన 108 దివ్యదేశాలలో ఒక్కటీ, పురాణాలలో అధిక మహిమాన్వితమైనదిగా వర్ణితమైనదీ అయిన శ్రీ అహోబల క్షేత్రంలో శ్రీ లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవం ఫాల్గుణ శుద్ధ పంచమి- ఈనెల 23 వ తేదీ మొదలు ఫాల్గుణ బహుళ పాడ్యమి-మార్చి 6వ తేదీ వరకు జరుగుతుంది.

24 వ తేదీ కొండమీద ధ్వజారోహణం 25న దిగువఅహోబలంలోధ్వజారోహణంలో మార్చి 2 న కొండమీద కల్యాణోత్సవం, 3 న దిగువ అహోబలంలో కల్యాణోత్సవం, 5 న కొండమీద గరుడోత్సవం. 6 న దిగువ అహోబలంలో గరుడోత్సవం జరుగుతాయి. ఉత్సవ సమయంలో అహోబలం కొండమీదికి బస్సు రాకపోకలు ఉంటాయి.

అహోబల లక్ష్మీనరసింహ క్షేత్రం నల్లమల కొండలలో, కర్నూలుజిల్లాలో వుంది. ఇది ఆళ్ళగడ్డకు 24 కిలోమీటర్లలో వుంది. ఆళ్ళగడ్డ నుండి తరచుగాను, ఉత్సవ సమయాల్లో కొండమీదికి బస్సు సర్వీసు వుంది.

అహోబలం హిరణ్యకశిపు ప్రాసాదమని ఈ ప్రాసాదంలోని ఒకానొక స్తంభం నుండే శ్రీమన్నారాయణుడు [illegible] రక్షణార్థం నరసింహమూర్తిగా ఆవిర్భవించాడని ఐతిహ్యం. ఆ ప్రాసాదం కొన్ని సహస్రాబ్దాల తర్వాత అహోబల పర్వతంగా మారి నరసింహ క్షేత్రమయిందట. కనుక ఇది స్వయంవ్యక్త క్షేత్రాలలో ఒక్కటి.

చోళ సామంతుడైన తిరుమంగైయాళ్వారు ఈ క్షేత్రంపై ద్రవిడభాషలో 10 పాశురాలు చెప్పారు. అందువల్ల ఇది దేశంలో శ్రీవైష్ణవులు పూజించే 108 దేశాలలో ఒక్కటయింది. తిరుమంగైయాళ్వారు దీనిని సింగవేల్ కున్రం అన్నారు — అంటే సింగరాయనికొండ. తిరుమంగైయాళ్వారు 8వ శతాబ్దంలో వున్నవారు. ఆయన పట్టినబట్టి ఈ పర్వత క్షేత్రం దుర్గమమైనప్పటికీ చాలా ప్రసిద్ధిలో వున్నట్టు తెలుస్తున్నది.

చారిత్రకంగాను ఈ దేవాలయం చాలా ప్రసిద్ధిచెందింది. కాకతీయ ప్రతాపరుద్రుడు తన దక్షిణ దండయాత్రలో ఈ క్షేత్రానికి వచ్చి నృసింహస్వామిని దర్శించి పెక్కు బహుమతులు ఇచ్చినట్టు, గర్భాలయ జీర్ణోద్ధారం చేసినట్టు శాసనాలవల్ల తెలుస్తున్నది. ఆయన కాలంలోనే అహోబలమఠం స్థాపితమైంది. అతడు శ్రీ ఆదివణ్ శఠకోపయతికి ప్రథమ శిష్యుడయ్యాడు.

విజయనగర సార్వభౌములు అహోబలాన్ని బాగా వృద్ధికి తెచ్చారు. గోల్కొండ సుల్తాను ఇబ్రహీం కుతుబ్ షాహీ దాడి నుండి ఈ క్షేత్రాన్ని రక్షించడానికి తమ రక్తం ధారపోశారు. మొదటి రంగదేవరాయలు కొండరాజు తిమ్మరాజనే తన సామంతరాజును 6వ శఠకోపయతి శ్రీ పరాంకుశస్వామి ఆదేశంపై పంపి, అహోబల ప్రాంతాన్ని శత్రువిముక్తం చేశారు. మరొక విచిత్రమేమిటంటే ఈ క్షేత్రం తమ వశంలో వున్నప్పుడు ముస్లిం పాలకులుకూడ ఈ దేవాలయ పూజలను ప్రోత్సహించారు. దీనికి కారణం వారికి జజియాపన్ను లభిస్తుందనే భావమే నంటారు.

ఆంధ్రదేశంలో దేవాలయాల నిర్మాణంలోనో, పునరుద్ధరణలోనో కాకతీయ, విజయనగర చక్రవర్తుల పేర్లు ముడిపడి వుండడం చరిత్ర సత్యం. అహోబలం కొండమీద ఈ చక్రవర్తులు విశాలమైన కల్యాణ మండపాలూ, ఎత్తైన గోపురాలు నిర్మించారు. మతాభిమానం, సంస్కృత్యభిమానం వెల్లివిరిసే పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించారు. శతాబ్దాలు గడచిపోయాయి. కాలం మారింది.

ఈ దేవాలయం ధనసంపన్నం కాకపోయినా, ప్రాచీన వైభవంనూచించే వాస్తుశిల్ప గోపురమండప సంపదలో మాత్రం అత్యంత సంపన్నం.

అహోబలంలో రెండు ధర్మసత్రాలు ఉన్నాయి. దీనిలో ఒక్కటి 16 గదులున్న తిరుమల-తిరుపతి దేవస్థానం వారిది. రెండవది మద్రాసు అర్యవైశ్యులది. అహోబలంగ్రామానికి విద్యుత్ సౌకర్యం వుంది. ఆళ్లగడ్డనుండి కొండమీదివరకు పక్కా తారరోడ్డు వుంది. మంచినీటికి కుళాయిలున్నాయి.

దేవాలయపునరుద్ధరణ, విస్తరణ కార్యక్రమం ఒకసంఘం పర్యవేక్షణలో జరుగుతున్నది. దేవాలయంలో పాంచరాత్రాగమం ప్రకారం నిత్యోత్సవాదులు జరుగుతాయి.

వర్నీలో మేలుజాతి దూడల ప్రదర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

బోధన్, ఫిబ్రవరి 14

కృత్రిమ గర్భాధానంవల్ల పుట్టిన దూడల ప్రదర్శనం బోధన్ తాలూకాలోని వర్నీ గ్రామంలోగత 10వ తేదీన ఏర్పాటుచేశారు.

జర్సీ, ఒంగోలు, ముర్రా, తార్‌పార్కర్ మున్నగు మేలుజాతి పశువుల కృత్రిమ గర్భాధానంలో పుట్టిన దూడలు ఒకరోజు వయసునుని మొదలు 18 నెలల వయసుగల దూడలవరకు ఈ ప్రదర్శనంలో వున్నాయి. ప్రజలు పరిసరగ్రామాల నుండి విశేషంగా వచ్చి ప్రదర్శనం చూచారు.

రుద్రూరు కీలక పశుగణాభివృద్ధి కేంద్రం డాక్టర్ పాండురంగరావు ప్రసంగిస్తూ పాడి కొరతను తీర్చాలంటే, మేలు రకం పశువులను పెంచాలన్నారు. ప్రజలు అందుబాటులో వున్న పశు వైద్యశాలలో కృత్రిమ గర్భధారణ పద్ధతిని అనుసరించి మేలురకం పశుజాతిని అభివృద్ధిపరచవచ్చునన్నారు.

ఈనెల 19వతేదీన పెంటకుర్దు గ్రామంలో ఇలాటి మరొక ప్రదర్శనం ఏర్పాటుచేస్తున్నట్టు ఆయన తెలిపారు.

నిజామాబాద్ పశువీర్యనిధి అసిస్టెంటు డైరెక్టర్ డాక్టర్ నారాయణరెడ్డి ప్రసంగిస్తూ బర్రెల పెంపకంకన్నా జర్సీఆవుల పెంపకం సులభమని, వాటికి బర్రెలకు తీసుకోవలసినంత ప్రత్యేకశ్రద్ధ అవసరం లేదనీ జర్సీఆవులు మెట్టప్రాంతాలలోను బ్రదుకగలవని అన్నారు. మన దేశపు ఆవులు నాలుగు సంవత్సరాలకు గాని ఎదకురావని జర్సీఆవులు 12నెలలకే ఎదకు వస్తాయనీ ఇవి నాలుగు మొదలు ఆరు లీటర్ల పాలు ఇస్తాయని కనుక జర్సీఆవులను పెంచడం రైతులకు లాభదాయకమని ఆయన అన్నారు.

పశుగణాభివృద్ధిశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖురేషీ ప్రదర్శనంలో దూడలకు బహుమతి పంచిపెడుతూ, పాడిగేదల పెంపకంలో వర్నీగ్రామం నిజామాబాద్‌లో ప్రముఖ స్థానం ఆక్రమిస్తుందన్నారు.

శ్రీ గద్దె వెంకటేశ్వరరావు ఈ ప్రదర్శనాన్ని ప్రారంభించారు.

అధ్యక్షత వహించిన శ్రీరామారావు తమ ప్రసంగంలో వర్నీ గ్రామస్థులు పాలకేంద్రానికి పాలుపోస్తూ, నెలకు 60 వేల రూపాయలు సంపాదిస్తున్నారనీ కీలక కేంద్రం ఏర్పాటులో ప్రభుత్వానికి కావలసిన ప్రజాసహకారం లభించగలదని అన్నారు. శ్రీ శ్రీమన్నారాయణ మొదలయిన వారు ప్రసంగించారు.

నిజామాబాద్‌జిల్లా పశు వైద్య శాఖాధికారులు, జంగరోగ నివారణాధికారులు ఈ ప్రదర్శనంలో పాల్గొన్నారు.

కోహిర్, నేలకల్‌లో బ్యాంకు శాఖల ఏర్పాటుకు విజ్ఞప్తి

జహీరాబాద్, ఫిబ్రవరి 14

జహీరాబాద్ తాలూకాలోని కోహిర్, నేల్కల్, రుద్రాసంగం గ్రామాలలో సిండికేటు బ్యాంకు శాఖలను ప్రారంభించాలని తాలూకాలోని చెరకు ఉత్పత్తిదార్లు విజ్ఞప్తి చేశారు. చెరకు ఉత్పత్తిదారుల సమస్యల గురించి చర్చించటానికై ఇటీవల నిజామ్ చక్కెర ఫ్యాక్టరీ, సిండికేటు బ్యాంకు అధికారులు, చెరకు ఉత్పత్తిదారులు కలిసి జరిపిన సమావేశంలో వాడుపై విధంగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతాలను సర్వే చేసి, బ్యాంకు శాఖల ఏర్పాటుకై బ్యాంకు కేంద్ర కార్యాలయానికి సిఫార్సు చేస్తామని సిండికేటు బ్యాంకు ప్రధాన ఇనస్పెక్టర్ శ్రీ వి.యస్. పర్కాల్ హామీ ఇచ్చారు.

రేపే మ్యాట్నీతో బ్రహ్మాండమైన విడుదల!

ఎ. వి. ఎమ్. వారి భక్త ప్రహ్లాద (ఈస్ట్‌మన్ కలర్)

తా॥ ఎస్. వి. రంగారావు, అంజలి, హరనాథ్, రేలంగి, దాసరి కృష్ణ, పద్మనాభం, వాణిశ్రీ, బేబీ రోజారమణి.

రాజేశ్వర్-(సికింద్రాబాద్)

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

—తెలుగు ఫిలిం రిలీజ్

19వ సంయుక్త వారం!



దీపక్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్

(నేడే అందు చూడండి)

రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30

తీరందాజ్ కరీంనగర్
అశోక్ గోదావరిఖని

—తెలంగాణా గీతా ఫిలింస్ (నవయుగధార పంపిణీదారులు)

విజయవంతమైన 10వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-45, 6-30, 9-30

శ్యాంప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్

రంభ ఊర్వశి మేనక

నిర్మాత మాగంటి రవీంద్రనాథ్ చౌదరి విజయ బాపినీడు పరుచూరి సాంబశివరావు

ప్రభాత్-హైదరాబాద్ అజంతా-సికింద్రాబాద్
వెంకటేశ్వర-మిర్యాలగూడ భారత్-మహబూబ్‌నగర్

6వ సంయుక్త వారం!

రోజూ 3 ఆటలు: 2-30, 6 00, 9-30

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

అత్తవారిల్లు

నిర్మాత పి.వి.సుబ్బారావు స్క్రీన్‌ప్లే మాటలు-కె.ప్రత్యగాత్మ

బసంత్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్
రామా-వరంగల్ వెంకటలక్ష్మి-ఖమ్మం

విజయవంతమైన 9వ సంయుక్త వారం!

లక్ష్మీ ఫిల్మ్స్ కంబైన్స్

సత్యవాది

దర్శకత్వం: బి.మధుసూదనరావు నిర్మాత: యస్.ఆర్.అమరాదేవి

నేడే అందు రోజూ

సంగం హైదరాబాద్
ప్రశాంత్ సికింద్రాబాద్
మీరా హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-45, 6-30, 9-30 2-30, 6-00, 9-30

లక్ష్మి-వరంగల్ ప్రభాత్-ఖమ్మం నటరాజ్-మిర్యాలగూడ

రేపటి నుండి: రోజ్ కరీంనగర్

—జనరల్ పిక్చర్స్ రిలీజ్

విజయవంతమైన 13వ సంయుక్త వారం!

శాంతి ఎయిర్‌కూల్డు హైదరాబాద్
ప్యారడైజ్ ఎయిర్‌కూల్డు సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 1-30, 6-00, 10-00 గం॥

నవీన్ వరంగల్ వినోదా ఖమ్మం పిక్చర్‌ప్యాలస్ నిజామాబాద్
లక్ష్మి మిర్యాలగూడ శ్రీలక్ష్మి నల్గొండ వాణీపిక్చర్‌ప్యాలెస్ జగిత్యాల

అడ్వాన్సుబుకింగ్: శాంతి: ఉ.11-00నుండి 1-00 వరకు మరియు 2-30నుండి4-30 వరకు

రేపే బ్రహ్మాండమైన విడుదల! ఉదయం 8.45 నిముల ఆటతో ప్రారంభం!

ముఖ్యగమనిక:- రేపు "సుదర్శన్ 70 ఎం ఎం" మరియు "అంజలి"లలో 5 ఆటలు: ఉ॥ 8-45, 11-45, 2-30, 6-15, 9-30
రేపటి నుండి 20వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు; ఉ॥ 11-15, 2-30, 6-15, 9-30

"సుదర్శన్ 70 ఎం ఎం"లో 24వ తేదీ గురువారం వరకు రోజూ4 ఆటలు;

విజయ & సురేష్ కంబైన్స్

సావాసగాళ్లు

ప్రొడ్యూసర్ నిర్మాత డి.రామానాయుడు దర్శకత్వం బోయిన సుబ్బారావు

ఆధారం: పి.రెడ్డి; నవయుగ సైజాం: విజయ, సురేష్ పిక్చర్స్

సుదర్శన్ 70 ఎం ఎం ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్
అంజలి సికింద్రాబాద్
మీరా ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్
సరోజ్ మరియు కాకతీయ వరంగల్
రమేష్ నిజామాబాద్
రాఘవమహల్ ఖమ్మం
17వ తేదీ నుండి శోభన బాలానగర్

అడ్వాన్సుబుకింగ్:- అన్నిథియేటర్లలోను రోజూ ఉ॥ 11గంటలనుండి మ॥ 1గంటవరకు, సా॥ 4 గంటల నుండి 6 గంటలవరకు పైతరగతులకుకలదు

"అంజలి"లో ఉ॥ 12 గంటల నుండి 1 గంట వరకు సా॥ 4 గంటల నుండి 5 గంటలవరకు గలదు.

Printed by K. R. Pattabhiram, B.A.,for the Proprietors of The DeccanChronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editorand Publisher K R Nandagopal,L.M.E.E, Editor Gora Sastry,